RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 03 మార్చ్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:230

**విజయవంతంగా ముగిసిన పది రోజుల "సంఘటన సృజన్ అభియాన్" శిక్షణ శిబిరం**

## పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన రాహుల్ గాంధీ



వికారాబాద్ మార్చ్ 2 వికారాబాద్ హరిత రిసార్ట్‌లో "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమం భాగంగా నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల పది రోజుల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ , కేసి వేణు గోపాల్ , సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల , ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్,తదితరులు పాల్గొన్నారు. పది రోజులపాటు కొనసాగిన ఈ శిక్షణ శిబిరంలో పార్టీ సంస్థాగత బలోపేతం, నాయకత్వ సామర్థ్యాల అభివృద్ధి, ప్రజలతో అనుసంధానం, ఎన్నికల వ్యూహరచన వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన డీసీసీ అధ్యక్షులు తమ తమ జిల్లాల రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయి నిర్మాణం, ప్రజా సమస్యలపై పార్టీ స్పందన తదితర అంశాలను విశ్లేషిస్తూ అనుభవాలను పంచుకున్నారు. "సంఘటన సృజన్" ప్రోగ్రామ్ చైర్మన్ సచిన్ రావ్ ఆధ్వర్యంలో, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా వంశీ చందర్ రెడీ, ఎమ్మెల్యే పరిగి రాంమోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిబిరం సమర్థవంతంగా నిర్వహించబడింది. వివిధ రంగాల నిపుణులు నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, సోషల్ మీడియా ఒ మీడియా నిర్వహణ, ఎన్నికల వ్యూహరచన, కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన వంటి అంశాలపై శిక్షణ అందించారు. రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో శిక్షణా శిబిరం ముగిసింది.

# స్పీకర్ వ్యవస్థకే

# వన్నె తెచ్చిన విలువల శిఖరం

**పదవి అంటే అధికారం కాదు... బాధ్యత అని చాటి చెప్పిన దార్శనికుడు,దుద్దిళ్ల శ్రీపాద రావు విలువల రాజకీయం... నేటి తరానికి స్ఫూర్తిదాయకం కర్ణాటక స్పీకర్ శ్రీ యూటీ ఖాదర్ ఫరీద్**




**తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హోళీ శుభాకాంక్షలు**



తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోళీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోళీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోళీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న రాహుల్ గాంధీ




హైదరాబాద్ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. అయనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంషాబాద్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ లో జరిగే ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ ( ఆఅఅ) అధ్యక్షుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి రాహుల్ బయలుదేరారు.

**రాహుల్ గాంధీపై చిల్లర విమర్శలు చేస్తున్నారు చామల కిరణ్ రెడ్డి**

వార్తా 5 లో

## శాఖల సమర్థత పెరిగేలా మెరుగైన సేవలు అందించాలి: చంద్రబాబు



అమరావతి మార్చ్ 2 ;: శాఖల సమర్థత పెరిగేలా మెరుగైన సేవలు అందించాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ నెల నుంచి 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా.. పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని అన్నారు. నూతన విధానాల అమలు అంశంపై పలు కీలక శాఖలతో, ఆర్ టిజిఎస్, పిపిపిపై సిఎం సమీక్ష జరిపారు. బాణాసంచా పేలుడు ఘటనలు పునరావృత్తం కాకూడదని, రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది ప్రవర్తనపై.. సంతృప్తి వ్యక్తమైందని సిఎంకు అధికారులు వివరించారు. పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న..స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెన్షన్ల విషయంలో అట్టడుగు స్థానంలో ఉన్నచోట.. సమర్థంగా పంపిణీ జరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు. ఆర్టిసి బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టిసి బస్ స్టేషన్ లో..సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో అన్ని బస్ స్టేషన్ లో టాయిలెట్స్ మరమ్మతులు పూర్తి చేయాలని, బస్ స్టేషన్ కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరేవరకు.. ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవినీతికి తావులేకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో.. నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలని, వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని, నూటికి నూరుశాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలని సూచించారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు.. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని చంద్రబాబు ఆదేశించారు.

## ఈ దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిందేనని కోరిన రేవంత్ రెడ్డి..

అందుకు స్పందించిన రాహుల్ గాంధీ మోడీ పై యుద్ధానికి సిద్ధం అంటూ ప్రధాన మంత్రి పదవి చేపట్టడానికి అంగీకారం తెలిపిన రాహుల్ గాంధీ..డీసీసీ ల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

ఈ దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాల్సిందే.

రాహుల్ జి కుటుంబం లో తాత, నానమ్మ, తండ్రి ప్రధానమంత్రి అయ్యారు కాబట్టి రాహుల్ గాంధీ కి ప్రధాన మంత్రి పదవి వ్యామోహము లేదు.

రాహుల్ జి అత్యంత సాధారణ వ్యక్తిలా అందరిలో కలిసిపోతు రాజకీయాలు చేస్తున్నారు.

కానీ నేడు దేశం ఉన్న పరిస్థితులలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా అయ్యేలా ప్రతి ఒక్కరు కష్టపడాలి.

నేను సీఎం గా అడగడం లేదు ఒక కాంగ్రెస్ కార్యకర్తగా కోరుకుంటున్న..రాహుల్ గాంధీ ప్రధాని పదవి కోసం కృషి చేయాలి, దేశం కోసం ఆ బాధ్యత తీసుకోవాలి.

రాహుల్ గాంధీ కి ప్రధానమంత్రి పదవి అలంకరణ కాదు ఈ దేశ ప్రజలకు సేవ చేయడం కోసమే..

ఆ దిశగా రాహుల్ గాంధీ సంసిద్ధత వ్యక్తం చేయాలి.. ఇది దేశ ప్రజల, కాంగ్రెస్ కార్యకర్తల బలమైన కోరిక..

సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని విన్న రాహుల్ గాంధీ నవ్వుతూ అందుకు సన్నద్ధం అన్నట్టుగా తల ఊపారు...

ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మిడిల్ ఈస్ట్‌లో తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్



హైదరాబాద్ మిడిల్ ఈస్ట్‌లో తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ పరిస్థితుల దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, భారత రాయబార కార్యాలయాల సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో తెలుగు ప్రజలను సురక్షితంగా తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటుందని, ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ వాసుల పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని తెలిపారు.

## రాహుల్‌గాంధీ.. రూ.1000 కోట్ల వసూలుకు వచ్చారా.. : కేటీఆర్



హైదరాబాద్ మార్చ్ 2 ;: లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.

ప్రజాబలం

03 మార్చ్ 2026 మంగళవారం

# ముగిసిన ఖమేనీ శకం

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ధృవీకరించింది. టెహ్రాన్‌లోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కీలకమైన సైనిక నాయకులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త ధృవీకరణ కావడంతో ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 40 రోజుల సంతాప దినాలను ప్రకటించింది. దశాబ్దాల కాలం పాటు ఇరాన్ రాజకీయ, సైనిక వ్యవస్థను శాసించిన ఒక శకం దీనితో ముగిసింది. ఖమేనీ మరణంతో అమెరికా, ఇజ్రాయెల్ పంతం నెగ్గినట్లయింది. అయితే యుద్ధం ముగిసిపోతుందా అంటే చెప్పడం కష్టం. ఖమేనీ చనిపోయినా ఇరాన్ లొంగిపోయే అవకాశాలు కనిపించడం లేదు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, నాయకత్వ బాధ్యతలను తాత్కాలికంగా ముగ్గురు సభ్యుల కౌన్సిల్ స్వీకరించింది. కానీ క్షేత్రస్థాయిలో పట్టున్న ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రతీకారేచ్ఛతో ఉంది. ఇప్పటికే అమెరికా స్థావరాలపై , ప్రాంతీయ మిత్రదేశాల లక్ష్యాలపై ఇరాన్ క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. నాయకత్వ శూన్యతను పూడ్చుకునే క్రమంలో ఇరాన్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా విశ్లేషిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఆపరేషన్‌ను ధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు లభించిన గొప్ప అవకాశంగా అభివర్ణించారు. ఇరాన్ పాలనలో మార్పు రావాలని అమెరికా ఆశిస్తున్నారు. అంటే లొంగిపోవాలని ఆయన కోరుకుంటున్నారు. కానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తమ ఆపరేషన్ ఇంకా ముగియలేదని, ఇరాన్ అణు , క్షిపణి వ్యవస్థలే తదుపరి లక్ష్యాలని స్పష్టం చేశారు. ఈ పరిణామం వల్ల మధ్యప్రాచ్యం ఒక్కసారిగా అనిశ్చితిలోకి వెళ్లిపోయింది. దుబాయ్, బహ్రెయిన్ వంటి వాణిజ్య కేంద్రాలపై దాడులు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఇరాన్ తన తదుపరి వారసుడిని ఎన్నుకునే ప్రక్రియలో ఉంది. ఖమేనీ కుమారుడు వారసుడు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే అమెరికా ప్రోద్భలంతో అధికార మార్పిడి సజావుగా సాగదని.. అంతర్గత తిరుగుబాట్లకు దారితీసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇరాన్ లోపల అంతర్యుద్ధం వంటి పరిస్థితులు తలెత్తితే, అది ప్రపంచ చమురు సరఫరాను , ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది. యుద్ధం ఆగిపోవడానికి బదులు, ఇది ఒక సుదీర్ఘమైన ప్రాంతీయ సంఘర్షణకు ఆరంభంగా మారుతుందేమోనన్న భయం గల్ఫ్ దేశాల్లో నెలకొంది. అందుకే ఖమేనీ అంతంతో అన్నీ అయిపోలేదు.. అసలు సమస్యలు ముందున్నాయని ప్రపంచదేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై క్షిపణులతో విజృంభించాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమర్చాయి. ఖమేనీ కూతురు, అల్లుడి కూడా ఈ దాడుల్లో మరణించినట్లు ఇరానీ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఖమేనీ మరణంతో పాటు 40 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటిస్తున్నట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నుంచి మొదలైన యుద్ధం నిర్విరామంగా కొనసాగుతోంది. ఖమేనీని హతమార్చుతామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత కొంతకాలంగా ప్రకటిస్తూ వస్తోన్నారు. చివరికి ఇజ్రాయెల్‌తో కలిసి తన శపథాన్ని ట్రంప్ నెరవేర్చుకున్నారు. అయితే ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో ప్రపంచ మార్కెట్లు కుదేలవుతున్నాయి. బంగారం, వెండి ధరలు మండిపోతున్నాయి. ఖమేనీ మరణంతో యద్ధం మరింత ముదిరే అవకాశముంది. గల్ఫ్ దేశాలైన దుబాయ్, ఖతార్, అబుదాబిపై ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. గల్ఫ్ దేశాలపై కూడా యుద్ధ ప్రభావం పడటంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో బంగారం ధరలు సోమవారం రికార్డ్ దిశగా దూసుకెళ్లే అవకాశముందని మార్కెట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైన కొద్ది సేపటికే ముందుగా క్రిప్టో కరెన్సీలపై దీని ప్రభావం పడింది. బిట్ కాయిన్ 5 శాతం పడిపోయి 64 వేల డాలర్ల మార్క్ కంటే దిగువకు పడిపోయింది. యుద్ధ ప్రభావంతో సోమవారం నుంచి మార్కెట్లు అస్థిరంగా ఉండవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టించచొచ్చని చెబుతున్నారు. ఇక ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం, అమెరికా కూడా యుద్ధంతో పాల్గొనడంతో ముడి చమురు ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. యుద్ధ ప్రభావం వల్ల ఇరాన్‌లో చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ క్రమంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటి వెళ్లవచ్చని అంటున్నారు. ఇజ్రాయెల్– అమెరికా దాడులతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భారత్ తన క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో సగానికిపైగా పైగా ఈ జలసంధి నుంచే తీసుకువస్తోంది. దీంతో ఈ అంశం తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది. ఇక్కడ రవాణాకు ఏ మాత్రం ఆంటంకం ఏర్పడినా ఇంధన, సరకు రవాణా వ్యయాలు భారీగా పెరుగుతాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇది పెను భారాన్ని మోపనుంది. ముడి చమురు ధరలు పెరిగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీంతో దేశవ్యాప్తంగా సరకు రవాణా ఖర్చులు పెరిగేందుకు అవకాశం ఉంది. ఎర్ర సముద్రంలో భద్రత లేకపోతే నౌకలు ఆఫ్రిగా మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో సరకు రవాణా సమయం 15–20 రోజులు అవుతుంది. దీంతో ఖర్చు 50 శాతం వరకు పెరుగుతంది. ఇవన్నీ అంతిమంగా వినియోగదారుడిపైనే పడతాయి. ఇదే కాకుండా ఇరాన్, ఇజ్రాయెల్, కువైట్ తదితర దేశాల గగనతలాలు పాక్షికంగా మూసివేశారు. దీంతో ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన కంపెనీలు అమెరికా, ఐరోపా రూట్లను మళ్లించాయి. దీంతో ఇంధ ఖర్చుల ప్రభావం కనిపిస్తుంది. దీంతో విమాన టికెట్ల ధరలు భారీగా పెరగవచ్చు. ప్రస్తుతం బ్యారెల్‌కు బ్రెంట్ క్రూడ్ 70 డాలర్ల కంటే ఎక్కువగా ఉంది. ఈ వారంలో ధరలు మరింత పెరిగితే పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశం ముడి చమురును 80 శాతం వరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది.

### శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

### శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన ఒ క్రీడా శాఖ ఆధ్వర్యంలో

సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.

దుద్దిళ్ల శ్రీపాద రావు

02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్‌సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లు మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు.

గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు.

1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు, ౦+గా, టీఎన్జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 113 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, తీఎశీ వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు.

ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు.

సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్షుప్తంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మంచి విషయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిటిడివో అంబాజీ, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలు గుర్తించి, నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభమైన యూరియా బుకింగ్ యాప్ ద్వారా, ఇప్పటివరకు రైతులు, 1 లక్షా 60 వేల యూరియా బస్తాలు బుక్ చేసుకొని, 1 లక్షా 40 వేల యూరియా బస్తాలు తీసుకున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత మండలాల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. సీఎం కప్ పోటీలలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు రావడం గర్వకారణం అని తెలిపారు. ఇందుకుగాను, అధికారులకు, కోచ్ లకు, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన డిసిఓ నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా అధికారి మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.
## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 31 ఫిర్యాదులు
## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చ్ 2 (ప్రజా బలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 31 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు ఘన నివాళి




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గం చౌటకూరు మండలం తాడ్దాన్ పల్లి చౌరస్తా వద్ద , ఆదివారం ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్, మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బుచ్చేంద్ర మాదిగ హాజరై మాట్లాడుతూ , 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన, అమరవీరులను స్మరించుకోవడం ప్రతి మాదిగ బిడ్డ బాధ్యత అని అన్నారు, అమరవీరుల త్యాగాల ఫలితంగా, సాధించిన ఎస్సీ వర్గీకరణ ప్రయోజనాలను, ప్రతి మాదిగ బిడ్డ, ఉపకులాల వారుసద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు, అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి
## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండజిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి2:**ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆయా మండలాల తహసీల్దారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీలను అందజేస్తూ కలెక్టర్ అదనపు కలెక్టర్లకు విన్నవించారు. ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులను వాటి పరిష్కారానికి చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను జిల్లాలోని పలువురు తహసీల్దార్లను పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశాలిచ్చారు.ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ, రెవెన్యూ, పౌరసరఫరాలు, విద్యా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, ఆర్ అండ్ బి, మెప్మా, తదితర శాఖలకు సంబంధించి ప్రజలు 222 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ రుణాలకు సిబిల్ స్కోర్ పరిగణనలోకి తీసుకోవద్దు -- మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 2:**మల్కాజిగిరి ఎంఎల్ఏ మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా అందించే రుణాలకు సిబిల్ స్కోర్ పరిగణలోనికి తీసుకోకుండా, ప్రాసెసింగ్ ఫీజు నామమాత్రంగా ఉండేలా చూడాలని బ్యాంక్ అధికారులను కోరారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిసిసి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్, మల్కాజిగిరి ఎంఎల్ఏ మర్రిరాజశేఖర్ రెడ్డి, ఆర్బిఐ డిజిఎం , నాబార్డు జిఎం హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టె ప్రతి పథకం ద్వారా నిరుపేదలు ఉపయోగించుకునేలా బ్యాంకు అధికారులు వారికి పూర్తి అవగాహన కల్పించడమే కాకుండా వారికి అవసరమైన మార్గనిర్దేశం అందించాలని అన్నారు.

వ్యవసాయానికి, పరిశ్రమలకు అందించే రుణాలను కాలాయాపన లేకుండా నిర్ణీత గడువులోగా ఇవ్వాలన్నారు. తమ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాల పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని, అట్టి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రుణాలు తీసుకున్న లబ్దదారులు సకాలంలో చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ పెరగడంతో పాటు భవిష్యత్తులో సులభతరంగా మరిన్నిరుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టె పథకాలను బ్యాంకుల ద్వారా పేదవర్గాల ప్రజలకు అందించి వారి అర్ధికాభివృద్ధికి దోహదపడాలని, అందుకు బ్యాంకర్లు ప్రభుత్వ పథకాల పై ప్రజలలో అవగాహన కల్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2025-26 ఆర్థిక సంవత్సరంలో ని రూ.28160.71 కోట్లు లక్ష్యాలకు గాను రూ.24900.93 కోట్లు చేరుకున్నారు . పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి అని తెలిపారు.

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక (PLP) 2026-27 సంవత్సరానికి గాను ప్రణాళిక పుస్తకం విడుదల చేయడం జరిగింది. ఈ ప్రణాళిక ద్వారా మొత్తం ?33,229.71 కోట్లు లక్ష్యంగా నిర్దేశించామని, బ్యాంకర్లు తమ లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి మరియు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు తెలిపారు. ప్రాధాన్యతా రంగంలో విద్యా రుణాల రుణ మెరుగుదల, జణ నిష్పత్తి 60% కంటే తక్కువగా సాధించకపోవడం గురించి ఎత్తి చూపబడింది. బ్యాంకర్లు ఈ సమావేశాలకు రాకపోవడం గురించి నాబార్డ్, RBIకి నివేదించి, ఆ బ్యాంకర్లకు తెలియజేయాలి మరియు సమాధానాలు పొందాలి అన్నారు.

ఈ సమస్యపై సరైన చర్యల కోసం రాష్ట్ర నియంత్రణ సమావేశాల కోసం SLBC, RBIకి కూడా తెలియజేయాలి. PMJJBY, PMSBY 60% కంటే ఎక్కువ సాధించాలని అన్ని బ్యాంకులు తెలియజేయబడ్డాయి.

బ్యాంకులు నూతన శాఖలు కొత్త ప్రారంభానికి

స్థానిక ప్రజా అవగాహన కోసం స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలి.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా గిరిజన అధికారి పద్మజా, వివిధ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినిని కలిసిన డబుల్ బెడ్ రూం అంబేద్కర్ నగర్ నూతన అభివృద్ధి కమిటీ



**హన్మకొండ జిల్లా మార్చి02:** అంబేద్కర్ నగర్ డబల్ బెడ్ రూమ్ నూతన అభివృద్ధి కమిటీ సభ్యులు పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అంబేద్కర్ నగర్ నూతన అభివృద్ధి కమిటీ సభ్యులకు నా శుభాకాంక్షలు. కాలిని అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వారధిగా ఉండాలన్నారు. మీరు గెలిపించిన మీ నాయకుడిగా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కమిటి అధ్యక్షులు ఓరుగంటి స్వామి,ప్రధాన కార్యదర్శి లకవత్ బాలాజీ, గూగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు




**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి** వికారాబాద్ హరితా రిసార్ట్‌లో సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమానికి విచ్చేసిన రాహుల్ గాంధీని కలిసిన వేణుగోపాల్, ప్రవీణ్,ఎండీ ఇఫ్తాకార్అలీ, ఎస్.ప్రకాశ్,ప్రసన్న రాజశేఖర్ ,రఘుపతి రెడ్డి తదితరులు

## 10 ఇంటర్‌సెప్టార్ రాకెట్లను తప్పించుకుని.. టార్గెట్‌ను ధ్వంసం చేసిన ఇరాన్ మిస్సైల్..

న్యూఢిల్లీ మార్చ్ 2 అమెరికా-ఇజ్రాయిల్ దళాలు శనివారం జరిపిన దాడికి ప్రతీకారంగా.. ఇరాన్ తమ క్షిపణుల ను ప్రయోగిస్తున్నది. ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా దేశాలపై తన ప్రతాంప చూపిస్తున్నది. అయితే ఇరాన్‌కు చెందిన ఓ మిస్సైల్ టార్గెట్ దిశగా వెళ్తున్న సమయంలో సుమారు 10 ఇంటర్‌సెప్టార్ రాకెట్లు దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశాయి. కానీ ఆ రాకెట్లు దాన్నిఏమీ చేయలేకపోయాయి. ఇంటర్‌సెప్టార్లను తప్పించుకుని ఇరాన్ వదిలిన క్షిపణి తన టార్గెట్‌ను ధ్వంసం చేసింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది. బహుశా ఈ వీడియోను జెరుసలాంలో తీసి ఉంటారని భావిస్తున్నారు. ఓ ఇంటిపై కప్పు నుంచి ఈ వీడియోను తీశారు. కానీ వాస్తవానికి ఎక్కడ నుంచి, ఏ టైంలో తీశారు తెలియడం లేదు. ఆ వీడియో బ్యాక్‌గ్రౌండ్‌లో ఓ మై గాడ్ అని అరుస్తున్న శబ్ధాలు వినిపించాయి. ఇరాన్ మిస్సైల్ మీదకు వెళ్తున్న ఇంటర్‌సెప్టార్ రాకెట్లకు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. అయితే ఆ క్షిపణి బహుశా ఇరాన్‌కు చెందిన ఫతాహ్ మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి కావొచ్చు అని అంచనా వేస్తున్నారు. ఫతాహ్-2 క్షిపణిని ఇరాన్ ఇటీవల అప్‌డేట్ చేసింది. తాజా సంక్షోభం నేపథ్యంలో ఇరాన్ ఆ ఆయుధాన్ని వాడి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఫతాహ్-2 హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ తరహా వెళ్తుంది. బాలిస్టిక్‌కు భిన్నంగా ఈ క్షిపణి ప్రయాణిస్తుంది. ఫతాహ్ క్షిపణితో ఇజ్రాయెల్ అంతం అవుతుందని గతంలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ పేర్కొన్న విషయం తెలిసిందే.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి, స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు.

# ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా 'హెల్త్ మిషన్ - 100' ప్రారంభం:జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "హెల్త్ మిషన్ - 100" ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "హెల్త్ మిషన్ - 100" ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి మార్చి 2 నుండి జూన్ 9 వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశలోని వారు, వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలను నేరుగా చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ మిషన్ మొత్తం నాలుగు దశల్లో అమలవుతుందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో భాగంగా మార్చి 31 వరకు మాతా శిశు ఆరోగ్యం, పాఠశాల విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్, వృద్ధులకు ప్రత్యేక ఓపీ సేవలు అందిస్తారు. మార్చి 27 నుండి ప్రారంభమయ్యే రెండవ దశలో 30 ఏళ్లు పైబడిన వారికి బీపీ, షుగర్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తారు. మూడవ దశలో క్షయ, హెచ్ఐవి వంటి అంటువ్యాధుల నియంత్రణతో పాటు ఎండదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తారు. చివరిగా నాలుగవ దశలో పట్టణ ప్రాంతాల్లోని 145 యూపీహెచ్‌సీలను (ఖూఎజం) 'పాలీ క్లినిక్‌లు'గా మార్చి స్పెషలిస్ట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

ముఖ్యంగా, ఈ 100 రోజుల్లో రాష్ట్రంలోని 42 లక్షల మంది పొదుపు సంఘాల మహిళలకు 30 రకాల పారామితులతో కూడిన డిజిటల్ హెల్త్ ప్రొఫైలింగ్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తామని, కొత్తగా నిర్మించిన టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# హైడ్రా ప్రజావాణికి 42 ఫిర్యాదులు

## చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఆక్రమణలు
## కోర్టులో కేసులున్నా పట్టించుకోకుండా నిర్మాణాలు
## ప్రగతినగర్ స్మశాన వాటికను కాపాడాలంటూ విన్నపాలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రగతినగర్‌లో ప్రజావసరాలకు ఉద్దేశించిన భూములు కబ్జాకు గురౌతున్నాయని వాటిని హైడ్రా కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రగతినగర్ స్మశానవాటిక స్థలం 5 ఎకరాలవరకూ ఉండగా.. కబ్జాలకు గురౌతోందని స్థానికంగా నివాసం ఉంటున్న ఆలేటి శ్రీనివాస రావు, జశ్వంత్‌తో పాటు పలువురు స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. స్మశాన వాటికను ఆనుకునే చెత్త డంపింగ్ యార్డుకు కూడా కేటాయించిన స్థలం దాదాపు 4 ఎకరాల వరకూ ఉన్న ప్రభుత్వ భూమి కూడా కబ్జాలకు గురౌతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే అధికారులు కూడా నిర్ధారించారని.. హైడ్రా వెంటనే రంగంలోకి దిగి కాపాడాలని కోరారు. అలాగే బాచుపల్లి పెద్దకుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో శ్మశాన వాటిక నిర్మిస్తున్నారని.. కోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ నిర్మాణాలు ఆగడంలేదని శిఖర రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. శేరిలింగంపల్లి మండలం మదీనాగూడలోని పోచమ్మ దేవాలయానికి చెందిన స్థలంలో అపార్టు మెంటు కడుతున్నారని.. గ్రామస్తులు అడ్డుకోగా ఆగిందని.. దీనిపై కోర్టుకు కూడా వెళ్లామని ప్రజావాణి ఫిర్యాదులో అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. న్యాయస్థానంలో కేసు పెండింగ్ ఉన్నా అక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇదే పరిస్థితి అమీన్‌పూర్ సర్వేనంబరు 971లోని పోచమ్మకుంటలో కూడా స్మశాన వాటికను నిర్మిస్తున్నారని.. ఈ చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలను కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు అందింది. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ ఎస్‌బీఆర్ కాలనీలో 25 ఫీట్ల రహదారిని 5 అడుగుల మేర ఆక్రమించి షాపులు నిర్మించారని.. దీంతో అంబులెన్స్‌లు, పాఠశాల బస్సులు రాలేని పరిస్థితి ఉందని హైడ్రా ప్రజావాణిలో ఎస్‌బీఆర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.



రహదారిని ఆక్రమించి నిర్మించిన షట్టర్లను తొలగించాలని కోరారు. ఇలా హైడ్రా ప్రజావాణికి మొత్తం 42 ఫిర్యాదులందగా.. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య వాటిని పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అందజేశా

# స్పీకర్ వ్యవస్థకే వన్నె తెచ్చిన విలువల శిఖరం






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** స్పీకర్ వ్యవస్థకే వన్నె తెచ్చిన విలువల శిఖరం శ్రీపాదరావు అని కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్ కొనియాడారు. రాజకీయాల్లో పదవి అనేది నెత్తిన పెట్టుకునే కిరీటం కాదు, అది బాధ్యత అని చాటిచెప్పిన దార్శనికుడన్నారు. సోమవారం హైటెక్ సిటీలోని శిల్పాకళా వేదికలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూటీ ఖాదర్ ఫరీద్ మాట్లాడుతూ.... సర్పంచ్ నుంచి స్పీకర్ వరకు ఎదిగిన శ్రీపాద రావు రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం లేకపోతే అది అధికారం అవుతుంది తప్ప సేవ కాదని బలంగా విశ్వసించారన్నారు. చివరి వరకూ... ప్రజా సేవే శ్వాసగా విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు.




ప్రజాప్రతినిధి సరిగ్గా పనిచేయకపోతే వెనక్కి పిలిచే "రీకాల్" విధానాన్ని మనస్ఫూర్తిగా సమర్థించిన గొప్ప ప్రజాస్వామ్యవాది శ్రీపాద రావు అని అన్నారు. స్పీకర్‌గా ఉన్నప్పుడు అధికార, ప్రతిపక్షాలకు సమాన అవకాశం కల్పించి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడారన్నారు. ఒక నాయకుడు ఎలా బతకాలో మాత్రమే కాదు, చనిపోయిన తర్వాత కూడా ప్రజల గుండెల్లో ఎలా బతికి ఉండాలో నిరూపించిన ధన్యజీవన్నారు. రాజకీయాల్లో నైతికత, పార్లమెంటరీ విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి మహనీయులు చూపిన అనుసరణీయమన్నారు. సభాపతి హోదాలో ఆయన నెలకొల్పిన ప్రమాణాలు నేటి తరుణంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం ఆయన పడిన తపన... నేటి తరం నాయకులకు ఒక పాఠ్యపుస్తకమన్నారు. శ్రీపాదరావు కేవలం చట్టసభకే పరిమితం కాలేదని, సామాజిక ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో కూడా అమాయకులను రక్షించేందుకు రాజ్యాంగ పరిధిలో ఉండి ధైర్యంగా పోరాడారని గుర్తు చేశారు. ఆయన చూపిన విలువల బాటలో పయనిస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా, నిబద్ధత గల నాయకుడిగా మంత్రి శ్రీధర్ బాబు ప్రజా సేవలో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లోనూ కొనసాగించాలని సూచించారు. "ప్రజా క్షేత్రంలో సాటి మనిషి కోసం ఎలా నిలబడాలి, కష్టాల్లో ఉన్నవారికి ఎలా అండగా నిలవాలనే నైతిక విలువల్ని మా నాన్న మాకు వారసత్వంగా ఇచ్చారు. తనను నమ్ముకున్న ఒక సామాన్య కార్యకర్త ఇంటికి వెళ్తూ, ప్రజల మధ్యే ఆయన అమరుడయ్యారు. తన ఊపిరి ఆగిపోయే వరకు ప్రతి అడుగు ప్రజల కోసమే వేశారు" అని శ్రీపాద రావు తనయుడు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని, అదే నిబద్ధతతో ప్రజా సేవలో ముందుకు సాగుతానన్నారు. కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్, ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, ఆది శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అరికెపూడి గాంధీ, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై చిల్లర విమర్శలు చేస్తున్నారు

**కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన చామల కిరణ్ రెడ్డి**

**పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగా ఉన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉంది**



బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్నారు
మీ నాయన,నువ్వు దోచుకున్నట్లు ఎవరు సీఎం కుర్చీలో కూర్చున్నా దోచుకుంటారని కేటీఆర్ భావిస్తున్నారు
బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపై రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారు
బిఆర్ఎస్ పార్టీకి సంస్థా లేదు గతం లేదు ఉన్నది ఐదుగురు మాత్రమే
పదేళ్ల పాలనలో ఈ ఐదుగురు ద్రాష్టాన్ని దోచుకున్నారు
మా కాంగ్రెస్ పార్టీలో అందరూ నాయకులే
బిఆర్ఎస్ పార్టీకి కుటుంబ పాలన తప్ప ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ జిల్లా అధ్యక్షులకు శిక్షణా తరగతులు లాంటి కార్యక్రమాలు డిక్షనరీలో లేవు
రాహుల్ గాంధీపై చిల్లర విమర్శలు చేస్తున్నారు
కేసీఆర్ ఎన్నడైనా సెక్రటేరియట్ కు వచ్చారా
ప్రగతి భవన్ లో ప్రగతి లేని పాలన ప్రజలకు అందించారు
సెక్రటేరియట్ ను కూలగొట్టి ఎక్కడ ఏ మంత్రి కూర్చున్నారో తెలియకుండా పాలన చేస్తున్నారు
ఇప్పుడు బామ్మర్ది వచ్చారు సాయంత్రానికి బావ వస్తారు
మధ్యలో బండి సంజయ్ రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారు
హైడ్రా వలన జరిగిన మంచి గురించి చర్చిద్దామా...? బండి సంజయ్
బండి సంజయ్ బిఆర్ఎస్ ట్రాప్ లో పడవద్దు
డ్రామారావు మాటలు బండి సంజయ్ పట్టించుకోవద్దు
బండి సంజయ్ కేంద్ర మంత్రి రాష్ట్రానికి ఏం చేయాలో ప్లాన్ చేయండి
రోజు పేపర్లు,టీవీల్లో ఉండాలని బండి సంజయ్ మాట్లాడుతున్నారు
బిఆర్ఎస్ చదివిన స్క్రిప్ట్ ను బండి సంజయ్ మాట్లాడుతున్నారు
బండి సంజయ్ రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించాలి
గుజరాత్ లో సబర్మతి రివర్ అభివృద్ధికి బీజేపీ సీఎం నరేంద్ర మోడీకి కాంగ్రెస్ సహకరించింది
అప్పటి అహ్మదాబాద్ నగర మేయర్ ఇమ్మత్ సింగ్ పటేల్, సీఎం నరేంద్రమోదీ కలిసి సబర్మతి రివర్ అభివృద్ధికి శంఖుస్థాపన చేశారు
ఇప్పుడు హైదరాబాద్ నగరంలో మూసీ ప్రక్షాళనకు బీజేపీ అడ్డం పడుతోంది
కిషన్ రెడ్డి,బండి సంజయ్,రామచంద్రరావు అడ్డుకుంటున్నారు
బిఆర్ఎస్ పదేళ్లు దోచుకుంటే బీజేపీ సైలెంట్ గా ఉంది
బిఆర్ఎస్,బీజేపీ ఒకరికి ఒకరు వకాలత్ తీసుకున్నారు

# కమలం గూటికి కామ్రేడ్లు..

కోల్ కత్తా, మార్చి 2, (న్యూస్ పల్స్) భారత రాజకీయాల్లో సిద్ధాంతపరంగా లెఫ్ట్, రైట్ పార్టీలు కమ్యూనిస్టులు, బీజేపీ. రెండు పార్టీల్లో ఉన్నవారు ఉప్పునిప్పులా ఉంటారు. కానీ విచిత్రం బీజేపీ కమ్యూనిస్టుల క్యాడర్ ను తమలో కలిపేసుకుంటోంది. ఇదేం మాయ అని అందరూ ఆశ్చర్యపోవాల్సి వస్తోంది.ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటలుగా ఉన్న త్రిపుర, పశ్చిమ బెంగాల్, ప్రస్తుతం కేరళలో బీజేపీ అనూహ్యంగా బలపడటం వెనుక ఒక పక్కా రాజకీయ మాయాజాలం కనిపిస్తోంది. పశ్చిమ బెంగాల్, త్రిపురలలో కమ్యూనిస్టుల పతనం తర్వాత క్షేత్రస్థాయి కేడర్‌కు రక్షణ కరువైన వేళ, అధికార తృణమూల్ కాంగ్రెస్ వంటి శక్తుల దాడులను తట్టుకోవడానికి వారు బలమైన ప్రత్యామ్నాయంగా బీజేపీని ఆశ్రయించారు. కానీ కేరళలో మాత్రం భిన్నమైన వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోంది.కమ్యూనిస్టుల ఓటు బ్యాంక్ నిరుపేదలు. పోరాటాలు చేస్తారు కానీ ఆ ఫలితాలు వస్తాయో రావో తెలియదు.కానీ మోదీ.. ఆ పోరాటాలు లేకుండానే వారికి కావాల్సినవి సమకూరుస్తున్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమం అనే నినాదాలను బీజేపీ తనదైన శైలిలో అందిపుచ్చుకుంది. ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న ఉచిత బియ్యం, గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇళ్లు వంటి పథకాలు కమ్యూనిస్టుల సంప్రదాయ ఓటు బ్యాంకైన పేదలు, కార్మికులను సూటిగా ఆకర్షించాయి. దీనికి సాంస్కృతిక జాతీయవాదం తోడవడంతో, అంతర్జాతీయవాదం కంటే దేశభక్తి, భద్రత వైపు ప్రజలు మొగ్గు చూపారు. సిద్ధాంతాల కంటే దైనందిన జీవితంలో స్పష్టమైన మార్పును చూపడం ద్వారా బీజేపీ కమ్యూనిస్టుల పునాదులను కదిలించగలిగింది.కేరళలో ఇప్పటికీ సీపీఎం, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోరు సాగుతున్నప్పటికీ, బీజేపీ ఓటు శాతం నిలకడగా పెరుగుతోంది. శబరిమల వంటి భావోద్వేగ అంశాలు, స్థానిక హిందూ ధర్మ రక్షణ నినాదాలతో కమ్యూనిస్టు అనుకూల హిందూ ఓటర్లను తనవైపు తిప్పుకోవడంలో బీజేపీ విజయం సాధిస్తోంది. త్రిపురలో 25 ఏళ్ల కమ్యూనిస్టు పాలనను కూల్చిన వ్యూహాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తూ, మూడవ ప్రత్యామ్నాయం నుండి ప్రధాన ప్రత్యర్థిగా ఎదిగేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. సామాజిక వర్గాల వారీగా ఓట్లను చీల్చడం ద్వారా కమ్యూనిస్టు పట్టును సడలించడం ఈ వ్యూహంలో భాగం.కమ్యూనిస్టు నేతలు ప్రజలకు దూరమై, గ్రామాల్లో శూన్యం ఏర్పడిన చోట రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలు సేవా కార్యక్రమాల ద్వారా పాతుకుపోయాయి. గ్రామస్థాయిలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, కమ్యూనిస్టుల పనితీరును అధ్యయనం చేసి వారి ఎత్తుగడలనే చిత్తు చేస్తూ ఆరెస్సెస్ కార్యకర్తలు బీజేపీకి మార్గం సుగమం చేస్తున్నారు. ఈ పక్కా ప్రణాళికతోనే కమ్యూనిస్టులను బలహీనం చేస్తూ, వారి కోటల్లోనే బీజేపీ తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ముందు ముందు కమ్యూనిస్టులు మరింత బలహీనపడటం ఖాయంగా కనిపిస్తోంది.

# కవిత త్వరలో సొంతంగా రాజకీయ అడుగులు



హైదరాబాద్, మార్చి 2, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సుదీర్ఘ కాలం సాగిన ఉత్కంఠకు రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో తెరపడింది. మాజీ ఎమ్మెల్సీ కవితకు ఈ కేసులో క్లీన్ చిట్ లభించడం బీఆర్ఎస్ శ్రేణులకు పెద్ద ఊరటనిచ్చినప్పటికీ, ఈ తీర్పు అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు పార్టీలోనూ, కల్వకుంట్ల కుటుంబంలోనూ పెను తుపానును సృష్టించాయి. ముఖ్యంగా కేటీఆర్ చేసిన ఒక ట్వీట్, దానికి కవిత ఇచ్చిన కౌంటర్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయికోర్టు తీర్పు వెలువడిన వెంటనే కేటీఆర్ స్పందించారు. ఈ కేసు కేవలం రాజకీయ కక్ష సాధింపు అని కొట్టిపారేశారు. అయితే, తన విశ్లేషణలో ఆయన ఒక కీలక వ్యాఖ్య చేశారు. "ఢిల్లీ లిక్కర్ స్కామ్ అనే కల్పిత గాథ వల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా బలి అయింది " అని పేర్కొన్నారు. కవితకు న్యాయం జరిగిందని చెబుతూనే, ఈ కేసు వల్లే పార్టీ ఓడిపోయిందనే అర్థం వచ్చేలా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.కేటీఆర్ చేసిన విశ్లేషణపై కవిత తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ ఓటమిని తన ఖాతాలో వేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ ఓటమికి నీ అహంకారమే కారణం, నాపై తప్పుడు ప్రచారాలు ఆపాలి" అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తాను జైలులో ఉన్న సమయంలో పార్టీ గానీ, అగ్ర నాయకత్వం గానీ కనీసం ఒక ప్రెస్ మీట్ పెట్టి కూడా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు తన వ్యక్తిగత లాభం కోసం జరిగింది కాదని, పార్టీ ప్రయోజనాల కోసం పోరాడుతుంటే తనను ఒంటరిని చేశారని ఆమె ఆరోపించారు. నిరుద్యోగం, హామీల అమలులో వైఫల్యం వంటి కారణాల వల్ల పార్టీ ఓడిపోతే, ఇప్పుడు ఆ నెపాన్ని తనపైకి నెట్టడం సరికాదని ఆమె స్పష్టం చేశారు.ఈ వివాదం కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య చిన్నపాటి ఘర్షణ మాత్రమే కాదు, దీని వెనుక లోతైన రాజకీయ కోణాలు ఉన్నాయి. కేసు గెలిచిన తర్వాత కవిత తన రాజకీయ ఇమేజ్‌ను తిరిగి పుంజుకోవాలని చూస్తున్నారు. కానీ కేటీఆర్ వ్యాఖ్యలు ఆమెను పార్టీకి నష్టం కలిగించిన వ్యక్తిగా చిత్రించేలా ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. కవిత త్వరలో సొంతంగా రాజకీయ అడుగులు వేయబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆమె తనపై ఉన్న లిక్కర్ స్కామ్ ముద్రను కోర్టు ద్వారా చెరిపేసుకున్న తరుణంలో, సొంత అన్నయ్యే దాన్ని పార్టీ ఓటమికి కారణంగా చూపడం ఆమెకు మింగుడుపడటం లేదు.లిక్కర్ స్కామ్ కేసులో న్యాయపరంగా కవిత విజయం సాధించినా, రాజకీయంగా మాత్రం కుటుంబంలో చిచ్చు రేపింది. కేటీఆర్ అహంకారం వల్ల ఓడిపోయామని కవిత, కవిత కేసు వల్లే పార్టీ దెబ్బతిందని కేటీఆర్ పరోక్షంగా వాదించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి ఢిల్లీ లిక్కర్ స్కాంలో క్లీన్ చిట్ వచ్చిన తర్వాత కూడా అన్నాచెల్లెళు ఇలా బహిరంగంగా విమర్శించుకోవడం ఆసక్తి రేపుతోంది.

# చెట్టును ఢీకొన్న బైకు ,ఇద్దరు మృతి




ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ధనోర (బి) రహదారి మూల మలుపు వద్ద చెట్టును బైకు ఢీకొట్టింది. ఘటనలో ఓ మహిళ, ఓ యువకుడు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. 108 సిబ్బంది అక్కడికి చేరుకుని సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించే ప్రయత్నం చేసారు. ప్రమాద స్థలం వద్దకు ఇంద్రవెల్లి పోలీసులు చేరుకున్ననారు. . కేసు నమోదు చేసి దర్యాప్తు. పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహాలను ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మూల మలుపు దగ్గర తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.

# ఎక్కడికక్కడ విమానాలు రద్దు

న్యూఢిల్లీ మార్చి 2, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు భారతీయు ప్రయాణ ప్రణాళికలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. మార్చి 1వ తేదీ ఆదివారం నాడు, భారతీయ విమానయాన సంస్థలకు చెందిన 350 కి పైగా విమానాలు రద్దు అయ్యాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ) తాజా డేటా ప్రకారం, మధ్యప్రాచ్య గగనతలంలో విధించిన ఆంక్షల కారణంగా విమానయాన రంగంలో ఈ పెద్ద అంతరాయం ఏర్పడింది. ప్రారంభంలో 444 విమానాలు రద్దు అవుతాయని భావించినప్పటికీ, ఈ సంఖ్య 350కి పరిమితం కావడం ఉపశమనం కలిగించింది.ఫిబ్రవరి 28న 410 దేశీయ విమానాలు రద్దు చేస్తున్నట్లు విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దేశంలోని అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలు ఈ అంతర్జాతీయ సంక్షోభం భారాన్ని భరిస్తున్నాయి.

ఖుఎ వర్గాల సమాచారం ప్రకారం, ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో 100 విమానాలు నిలిచిపోగా, ముంబై విమానాశ్రయంలో 125 విమానాలు రద్దు అయ్యాయి.తాజా ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, భారతదేశంలోని అన్ని ప్రధాన విమానాశ్రయాలను అప్రమత్తంగా ఉంచారు. మంత్రిత్వ శాఖ, విమానయాన సంస్థలు, విమానాశ్రయ నిర్వాహకులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రయాణీకుల రద్దీని నిర్వహించడానికి, అవసరమైన సహాయం అందించడానికి, ఏదైనా ఊహించని మళ్లింపులను సజావుగా నిర్వహించడానికి విమానాశ్రయాలలో సీనియర్ అధికారులను నియమించారు.ఈ సంక్షోభం దేశీయ మార్గాలకే పరిమితం కాలేదు. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ఆదివారం 22 అదనపు అంతర్జాతీయ సర్వీసులను రద్దు చేసింది. దీంతో, మధ్యప్రాచ్య సంక్షోభం కారణంగా ఎయిర్ ఇండియా రద్దు చేసిన మొత్తం అంతర్జాతీయ విమానాల సంఖ్య ఇప్పుడు 50కి చేరుకుంది. మధ్యప్రాచ్య గగనతలాన్ని ఉపయోగించి ఎంపిక చేసిన అంతర్జాతీయ విమానాల సస్పెన్షన్‌ను ఎయిర్‌లైన్ మార్చి 2 వరకు పొడిగించింది.పరిస్థితిని జాగ్రత్తగా అంచనా వేసిన తర్వాత ఈ ముందు జాగ్రత్త చర్య తీసుకున్నట్లు ఎయిర్‌లైన్ యాజమాన్యం తెలిపింది. స్పైస్‌జెట్ మార్చి 2, 2026 వరకు భారతదేశం ? యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (జంఇ) మధ్య 33 విమానాలను కూడా రద్దు చేసింది. లుఫ్తాన్సా, ఎమిరేట్స్ వంటి గ్లోబల్ ఎయిర్‌లైన్స్ కూడా కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి.

రీఫండ్ ? రీషెడ్యూల్ కోసం నియమాలు ఏమిటి?
ముందస్తుగా టిక్కెట్లు బుక్ చేసుకున్న, అత్యవసర ప్రయాణాలు చేస్తున్నవారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

అయితే, ఈ క్లిష్ట సమయంలో ఆర్థిక నష్టం నుండి కస్టమర్లను రక్షించడానికి విమానయాన సంస్థలు ప్రయత్నించాయి.

ఇండిగో, ఎయిర్ ఇండియా రెండూ మధ్యప్రాచ్యానికి, అక్కడి నుండి ప్రయాణించేవారికి అదనపు ఖర్చు లేకుండా టిక్కెట్లను రీషెడ్యూల్ చేయడం లేదా పూర్తి వాపసు పొందే అవకాశాన్ని ప్రకటించాయి. మార్చి 7 వరకు ప్రయాణానికి ఫిబ్రవరి 28న లేదా అంతకు ముందు బుక్ చేసుకున్న టిక్కెట్లకు పూర్తి మినహాయింపు వర్తిస్తుందని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 28 వరకు చేసిన బుకింగ్‌లకు (మార్చి 5 వరకు షెడ్యూల్ చేసిన ప్రయాణానికి) అదే ప్రయోజనాన్ని పొడిగించింది.

# రేవంత్ యూ టర్న్ వెనుక...



హైదరాబాద్, మార్చి 2, ముందూ వెనుకా ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకోవడం, వాటిని గుట్టుగా అమలు చేయాలనుకోవడం, తీరా అవి బయటపడి వివాదాస్పదమయ్యాక మిన్నకుండిపోవడమో లేదా వెనక్కి తీసుకోవడమో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. హైడ్రా కూల్చివేతల నుంచి ఖమ్మం భూముల వ్యవహారం వరకు ఇదే ధోరణి కనిపించింది. తాజాగా, గత కేసీఆర్ ప్రభుత్వం స్వరూపానంద స్వామికి కేటాయించిన అత్యంత ఖరీదైన కోకాపేట భూముల విషయంలోనూ రేవంత్ సర్కార్ చివరకు వెనక్కి తగ్గాల్సి వచ్చింది.విశాఖ శారదాపీఠం నిర్వాహకులు స్వరూపానంద స్వామి గురించి తెలిసిన వారు చాలా మందే ఉన్నారు. ఆయన పీఠానికి సంప్రదాయ శారదాపీఠాలతో సంబంధం లేకపోయినప్పటికీ, రాజకీయ పలుకుబడితో ఆయన తన ప్రభావాన్ని చాటుకున్నారు. తొలుత సుబ్బరామిరెడ్డి సౌజన్యంతో, ఆపై తన చతురతతో జగన్, కేసీఆర్ వంటి నేతల వద్ద ప్రాపకం సంపాదించారు. కేసీఆర్ కు ఉన్న ఆధ్యాత్మిక విశ్వాసాలను, హోమాలపై ఉన్న ఆసక్తిని అనుకూలంగా మలచుకుని, రాజశ్యామల యాగాలు నిర్వహించి ప్రతిఫలంగా కోకాపేటలో అత్యంత విలువైన భూములను కేటాయింపజేసుకోగలిగారు.ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి హయాంలో స్వరూపానంద చలాయించిన పెత్తనం అంతా ఇంతా కాదు. విశాఖలో ఏకంగా ఒక కొండనే రాయించుకోవడమే కాకుండా, తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ భూకేటాయింపులను రద్దు చేసి, కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో ఆయన అక్కడ పట్టు కోల్పోయారు. దీంతో కోకాపేటలో కేసీఆర్ ఇచ్చిన భూమినే తన ప్రధాన కేంద్రంగా మార్చుకోవాలని ఆయన భావించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ భూకేటాయింపులను రద్దు చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది, కానీ ఆలస్యంగా స్పందించడం వల్ల ఇప్పుడు సమస్య సంక్లిష్టంగా మారింది.2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట (నియోపోలిస్) లోని సర్వే నంబర్ 240లో రెండు ఎకరాల అత్యంత విలువైన భూమిని విశాఖ శారదా పీఠానికి కేటాయించింది. వేద పాఠశాల, రాజశ్యామల ఆలయం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం కేవలం ఎకరా ఒక్క రూపాయికే (మొత్తం రూ. 2) నామమాత్రపు ధరతో ఈ కేటాయింపులు జరిగాయి. మార్కెట్ విలువ ప్రకారం వందల కోట్లు పలికే భూమిని ఇలా ఉచితంగా ఇవ్వడంపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. హైకోర్టులో కూడా దీనిపై పిటిషన్లు దాఖలయ్యాయి.ప్రస్తుత రేవంత్ సర్కార్ ఈ భూమిని తిరిగి తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకు కొన్ని కారణాలను ప్రభుత్వం చెప్తోంది. కోకాపేట్ నియోపోలిస్ ప్రాంతం సముద్ర మట్టానికి 592 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఈ ఎత్తైన ప్రదేశంలో రిజర్వాయర్ నిర్మిస్తే, గ్రావిటీ ద్వారా నియోపోలిస్, చుట్టుపక్కల ప్రాంతాలకు పంపింగ్ అవసరం లేకుండా నీటి సరఫరా చేయవచ్చని ప్రభుత్వం చెబుతోంది. రాజకీయ ఒత్తిళ్లతో గత ప్రభుత్వం చేసిన నామమాత్రపు కేటాయింపులను సమీక్షించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.కోకాపేటలో ఎకరం భూమి ధర ప్రస్తుతం సుమారు 150 కోట్ల రూపాయలు. అంటే రెండున్నర ఎకరాల విలువ దాదాపు 400 కోట్ల రూపాయలు. ఈ భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుంటుందనే సంకేతాలు రాగానే, స్వరూపానంద చాకచక్యంగా 'హిందూత్వం' కార్డును ప్రయోగించారు. తొలుత అధికారులు సంప్రదించినప్పుడు కోకాపేట భూమిని వదులుకుని, శంషాబాద్ వద్ద రెండు ఎకరాలు తీసుకునేందుకు ఆయన అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ చివరి నిమిషంలో ఇతర రాజకీయ పక్షాలతో రచ్చ చేయించి, పీఠానికి ఇచ్చిన భూములను లాక్కుంటున్నారనే ప్రచారం మొదలుపెట్టారు. దీంతో డిఫెన్స్‌లో పడ్డ రేవంత్ ప్రభుత్వం.. పీఠానికి ఇచ్చిన భూములను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని ప్రకటించింది. ఫలితంగా, ఎకరానికి కేవలం ఒక రూపాయి చొప్పున కేసీఆర్ కేటాయించిన ఆ విలువైన భూమిలోనే ఇప్పుడు ఈ స్వయం ప్రకటిత పీఠాధిపతి తన సామ్రాజ్యాన్ని కొనసాగించబోతున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లోని అస్థిరత స్వరూపానందకు వరంగా మారింది.

# ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్ వ్యూహాలు



హైదరాబాద్, మార్చి 2, ఉద్యమ ప్రస్థానంలో పుట్టిన పార్టీ టీఆర్ఎస్. తర్వాత అది కాస్తా బీఆర్ఎస్ గా మారింది. ఎప్పుడు ఎలాంటి విపత్కర పరిస్థితి ఏర్పడిన జై తెలంగాణ నినాదంతో నెట్టుకుంటూ వచ్చిందీ పార్టీ. అయితే రోజులు మారాయి. పదేళ్లపాలన తర్వాత కూడా విమర్శలు వస్తున్నప్పుడు జై తెలంగాణ నినాదంతో ముందుకెళ్లాలంటే కుదరదు. ఆవిషయాన్ని హైకమాండ్ గుర్తించింది. దీంతో సెంటిమెంట్ నుంచి సమస్యలపై పోరాటం దిశగా శ్రేణులను కార్యోన్ముఖుల్ని చేస్తున్నారు పార్టీ అధినేత కేసీఆర్.పార్టీని మళ్లీ బలోపేతం చేయాలంటే క్షేత్రస్థాయి నుంచి మొదలు పెట్టాలనే నిర్ణయానికి బీఆర్ఎస్ వచ్చింది. అందుకే ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాలకు పరిమితం కాకుండా జిల్లాలపై ఫోకస్ పెంచుతోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.భూసేకరణ, భూముల వివాదాలు, రైతుల సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై ప్రత్యక్షంగా స్పందిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం, నాగర్ కర్నూల్ వంటి జిల్లాల్లో ఇప్పటికే పర్యటనలు ప్రారంభించారు. త్వరలో రైతు ఆత్మహత్యల కుటుంబాలను కూడా పరామర్శించేలా ప్లాన్ చేస్తున్నారు.ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ కేంద్రంగా కేసీఆర్ రాజకీయ వ్యూహాలు రచిస్తున్నారు. బయటకు పెద్దగా కనిపించకపోయినా, పార్టీని మళ్లీ నిలబెట్టేందుకు క్రమంగా పావులు కదుపుతున్నారు. నియోజకవర్గాల వారీగా కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ ఓటమి కారణాలను విశ్లేషిస్తున్నారు.కార్యకర్తల్లో నెలకొన్న నిరుత్సాహాన్ని తొలగించి, "మళ్లీ మనదే పాలన" అనే నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం జరుగుతోంది. అలాగే సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక బృందాలను కూడా సిద్ధం చేస్తున్నారు.పార్టీ నుంచి కొందరు నేతలు వెళ్లిపోతున్నా, కేసీఆర్ మాత్రం తొందరపడటం లేదు. ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి మండలానికి ఇన్‌ఛార్జ్‌లను నియమించాలనే ఆలోచనలో ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుంచే క్యాడర్‌ను సిద్ధం చేస్తున్నారు.ఓటమి తర్వాత వెనక్కి తగ్గినట్టుగా కనిపించిన బీఆర్ఎస్, ఇప్పుడు కొత్త రూపంలో తిరిగి వస్తోంది. కేసీఆర్ సైలెంట్ ఆపరేషన్, కేటీఆర్ గ్రౌండ్ యాక్టివిటీ, కొత్త నాయకత్వం కలయికతో గులాబీ దళం మళ్లీ బలపడుతుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# తలనొప్పిగా మారిన రాజ్యసభ ఎలక్షన్స్

హైదరాబాద్, మార్చి 2, తెలంగాణ కాంగ్రెస్‌లో రాజ్యసభ సీట్ల ఎంపికపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఆశావహులు పెద్దఎత్తున ఉండడంతో ఎవరిని అదృష్టం వరిస్తుందోనని గాంధీభవన్ లో ఉత్కంఠ నెలకొంది. ఖాళీ అవుతున్న 2 రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి తమకున్న బలంతో ఒక సీటు ఏకపక్షంగా దక్కనుంది. అయితే, రెండో సీటును దక్కించుకోవాలంటే అవసరమైన మ్యాజిక్ ఫిగర్ కోసం కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక కేవలం సామాజిక సమీకరణాలకే పరిమితం కాకుండా, జాతీయ స్థాయిలో పార్టీకి అండగా నిలిచే నేతల వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.ఒక రాజ్యసభ స్థానాన్ని గెలవడానికి కనీసం 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్ పార్టీకి సొంతంగా 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఒక సీపీఐ ఎమ్మెల్యే, ఏడుగురు ఎంఐఎం సభ్యుల మద్దతుతో ఈ సంఖ్య 74కు చేరుతుంది. మొదటి సీటును 40 ఓట్లతో గెలిచిన తర్వాత, కాంగ్రెస్ వద్ద మిగిలేది 34 ఓట్లు మాత్రమే. రెండో సీటు గెలవాలంటే మరో 6 ఓట్లు అదనంగా అవసరం. మరోవైపు.. విపక్షాలకు కూడా రెండో సీటును కైవసం చేసుకునేంత బలం లేదు. బీఆర్ఎస్ కు 36 మంది ఎమ్మెల్యేలు ఉండగా. అందులో దాదాపు 10 మంది కాంగ్రెస్ గూటికి చేరారు. బీజేపీకి 8 మంది మాత్రమే ఉన్నారు.

దీంతో ఈ సీటును దక్కించుకోవడం బీఆర్ఎస్, బీజేపీకి వీలు కాదు. అందుకే తమతో కలిసొచ్చే పార్టీలతో కలిసి కాంగ్రెస్ రెండో స్థానాన్ని కూడా కైవసం చేసుకునే అవకాశం ఉంది.పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయగల, చట్టపరమైన అంశాలపై పట్టున్న నేతలను పంపాలని హైకమాండ్ భావిస్తోంది. ఈ క్రమంలో ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రేసులో అభిషేక్ మను సింఘ్వీ ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారు.

ఆయన స్థానమే ఇప్పుడు ఖాళీ అవుతుండగా, ఆయన్ను మరోసారి రాజ్యసభకు పంపించాలనే ఆలోచనలో హైకమాండ్ ఉన్నట్టు సమాచారం. పార్టీకి జాతీయ స్థాయిలో ట్రబుల్ షూటర్‌గా సింఘ్వీ ఉన్నారు. ఇక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు కూడా గట్?గా వినిపిస్తోంది. తెలంగాణ వ్యక్తి కావడం, ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడం ఆయనకు కలిసొచ్చే అంశాలు.అధిష్ఠానం పారాచూట్ అభ్యర్థులను దింపాలని చూస్తుంటే, రాష్ట్ర నేతలు మాత్రం స్థానిక సమీకరణాలను తెరపైకి తెస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి పార్టీని నమ్ముకున్న వీ.హనుమంతరావు వంటి సీనియర్లు, ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డి పేరు గట్టిగా వినిపిస్తోంది. అలాగే సీనియర్ నేతలు జానారెడ్డి, కోదండరెడ్డి కూడా తమ సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 'స్థానికత వర్సెస్ జాతీయ అవసరాల' మధ్య నలిగిపోతోంది. ఒకవేళ ఇద్దరు అభ్యర్థులను బయటి నుంచి లేదా న్యాయ నిపుణులను ఎంపిక చేస్తే, కష్టకాలంలో పార్టీని కాపాడిన స్థానిక నేతల్లో అసంతృప్తి చెలరేగే ప్రమాదం ఉంది. మరోవైపు, రెండో సీటును గెలవాలంటే ఎమ్మెల్యేలందరినీ ఏకతాటిపైకి తెచ్చి క్రాస్ ఓటింగ్ జరగకుండా చూసుకోవడం రేవంత్ రెడ్డికి పెద్ద పరీక్ష కానుంది.వచ్చే రెండు రోజుల్లో సోనియా గాంధీ, ఖర్గే తుది నిర్ణయం తీసుకోనున్నారు

# కాళేశ్వరం, మేడిగడ్డ సంగతేంటీ...

కరీంనగర్, మార్చి 2, కాళేశ్వరం.. తెలంగాణలో గత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రాజెక్టు. కేవలం నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించారు. నీటి ఎత్తిపోతలు కూడా రెండేళ్లు సక్రమంగానే చేశారు. కానీ, మూడో ఏడాది ప్రాజెక్టులో కీలక బ్యారేజీ అయిన మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగిపోయాయి. అన్నారం బ్యారేజీ పిల్లర్లకు సమీపంలో బుంగలు పడ్డాయి. దీంతో ఒక్కసారిగా ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. రెండున్నరేళ్లుగా బ్యారేజీలు ఖాళీగా ఉంటున్నాయి. ఎల్లంపల్లి నుంచే నీటిని లిఫ్ట్ చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకు బ్యారేజీ కుంగుదల ప్రచారాస్త్రంగా మారింది. దీంతో ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. కాళేశ్వరంలో అవినీతి, అక్రమాలను నిగ్గు తేల్చేందుకు జుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేశారు. ఏడాదిపాటు విచారణ చేసిన కమిషన్ నివేదిక కూడా ఇచ్చింది. కానీ రేవంత్ ప్రభుత్వం దానిపై కేంద్రానికి లేఖ రాసింది.ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి 2016లో బీఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించింది. 20 లిఫ్టులు, 19 పంప్ హౌస్‌లు, 20 రిజర్వాయర్లతో 280 టీఎంసీల నీటిని మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు ఎత్తిపోయించేలా రూపొందించారు. 1.47 లక్షల కోట్ల ఖర్చుతో 18.25 లక్ష ఎకరాలకు నీటి సరఫరా లక్ష్యం నిర్మాణం చేపట్టారు. 139 మెగావాట్ల బాహుబలి మోటార్లు ఏర్పాటు చేశారు. ఇందుకోసం 12 సబ్‌స్టేషన్లు ప్రత్యేకంగా నిర్మించారు.

అవినీతి ఆరోపణలు, దర్యాప్తు

మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో భారీగా అవినీతి జరిగిందని కాంగ్రెస్, బీజేపీ ఆరోపించాయి. మొదటి నుంచి కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని విమర్శించారు. అది నిజమే అన్నట్లు పిల్లర్లు కుంగిపోవడంతో ప్రజలు కూడా మొదట నిజమే అని భావించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ఘోష్ కమిషన్ రిపోర్టు మునుపటి ప్రభుత్వంపై ఆర్థిక లోపాలు, కాంట్రాక్టర్లకు అనైతిక లాభాలు తేల్చింది. సీబీఐ దర్యాప్తు ఆదేశించింది,ఏడో బ్లాక్‌లో 16?22 పిల్లర్లు దెబ్బతిని, ఫౌండేషన్లు బలహీనపడ్డాయి. రెండేళ్లుగా మరమ్మతులు చేయలేదు. దీంతో ప్రాజెక్టు నిరుపయోగంగా మారింది. ఈ క్రమంలో కమిషన్ పేరుతో రెండేళ్లుగా ప్రాజెక్టుకు మరమ్మతు చేపట్టకపోవడంపై ప్రజల్లో, రైతుల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేల కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాజెక్టును రేవంత్ సర్కార్ నిరుపయోగంగా మార్చిందన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయం సరికాదన్న భావన ప్రజల్లో క్రమంగా బలపడుతోంది.ప్రజల ఒత్తిడి, రైతుల ఆందోళనలతో మొదట 'వృథా' అని చెప్పిన సీఎం, ఇప్పుడు మరమ్మతులకు సిద్ధమయ్యారు. నిర్మాణ సంస్థకు నోటీసులు పంపి మరమ్మత్తులు చేయించుతున్నారు. ప్రాజెక్టు పూర్తి చేసి నీటి ప్రవాహం పునఃప్రారంభం, రైతుల అవసరాలు తీర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.మొత్తానికి కాళేశ్వరం విజయంలో సీబీఐ విచారణ మొదలు కాలేదు. మరోవైపు రెండున్నరేళ్లుగా వృథాగా ఉంటుంది. దీంతో ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై వ్యతిరేకత వస్తోంది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డికి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. దీంతో మరమ్మతులు షురూ చేశారు.

## అన్నారం బ్యారేజిని కూల్చేందుకు కుట్ర
## ఎక్స్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.

ఈ మేరకు ఎక్స్ లో తన వాదాన్ని పోస్టు చేసారు. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరం. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని ప్రమాదంలోకి నెడుతుంది రేవంత్ సర్కార్.. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుంది. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది. కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు.

# సంపూర్ణ చంద్ర గ్రహణం
# మంగళవారం యాద్రాద్రి ఆలయం మూసివేత



యాదగిరిగుట్ట మంగళవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మూసివేయనున్నారు. ఆలయ ఈఓ భవాని శంకర్ మాట్లాడుతూ × రేపు ఉదయం 7 గంటల నుండి ఎల్లుండి ఉదయం 3 గంటల వరకు ఆలయం మూసివేస్తాం. ఎల్లుండి ఉదయం 3గంటలకు ఆలయాన్ని తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ ఆలయ శుద్ధి చేయనున్నామని అన్నారు.

సంప్రోక్షణ ఆలయ శుద్ధి అనంతరం నిత్యా పూజలు నిర్వహించి భక్తులను స్వామి వారి దర్శనాలకు అనుమతించనున్నారు

# కరెంట్ షాక్ తప్పదా

హైదరాబాద్, మార్చి 2 వేసవి తాపం మొదలవడంతో ఇళ్లలో ఏసీలు, కూలర్ల వాడకం క్రమంగా పెరుగుతోంది. అయితే విద్యుత్తును విచ్చలవిడిగా వాడితే నెలాఖరులో భారీ బిల్లులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ 'గృహజ్యోతి' పథకం వర్తించాలంటే నెలకు 200 యూనిట్ల లోపే వినియోగం ఉండాలి. ఒక్క యూనిట్ ఎక్కువైనా ఈ పథకం వర్తించదు కాబట్టి, వినియోగదారులు పొదుపు మంత్రం పాటించడం ఎంతో ముఖ్యం.పాతకాలపు ఫ్లోరోసెంట్ ట్యూబ్‌లైట్లకు బదులుగా ఎల్‌ఈడీ (ఒఇఆ) బల్బులను వాడటం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గుతుంది.ఏసీ ఉష్ణోగ్రతను ఎప్పుడూ 24 నుంచి 26 డిగ్రీల మధ్య ఉంచాలి. ఇన్వర్టర్ ఏసీలు వాడటం వల్ల గది చల్లబడగానే అవి ఆటోమేటిక్‌గా ఆగిపోయి విద్యుత్తును ఆదా చేస్తాయి. వేసవి ప్రారంభానికి ముందే ఏసీలను మెకానిక్‌తో తనిఖీ చేయించడం మంచిది.ఫ్రిజ్లు, ఏసీలు, ఫ్యాన్లు కొనేటప్పుడు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇచ్చే 5 స్టార్ రేటింగ్ ఉన్న పరికరాలను ఎంచుకుంటే బిల్లు తక్కువగా వస్తుంది.అవసరం లేనప్పుడు టీవీలు, కంప్యూటర్లు, ఫ్యాన్లను ఆపివేయాలి. మొబైల్ ఛార్జింగ్ పూర్తయ్యాక ప్లగ్ నుంచి ఛార్జర్‌ను తప్పనిసరిగా తొలగించాలి. రిఫ్రిజిరేటర్లలో సీజన్‌ను బట్టి ఫ్రీజర్ సెట్టింగ్స్ మార్చుకుంటూ ఉండాలి.

# రికార్డులు బ్రేక్..
# అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు

హైదరాబాద్, మార్చి 2, తెలంగాణలో విద్యుత్ వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇవాళ 6,267 మెగావాట్లకు చేరుకుంది. దీనికి కారణంగా ఎండల తీవ్రత పెరగటమేనని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విద్యుత్ వినియోగం ఉంటుందని అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 8 తర్వాత నుంచే ఎండలు భగ భగ మండుతున్నాయి. మధ్యాహ్నం సమయానికి కాలు బయట పెట్టలేని పరిస్థితి. ఇక రాత్రి సమయాల్లో తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. టీజీఎస్‌పీడీసీఎల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరి చివరి వారంలో శనివారం గరిష్ట విద్యుత్ డమాండ్ 6,057 మెగావాట్లు నమోదు అయింది.తాజాగా ఆ రికార్డు సైతం చెరిగిపోయింది. ఇవాళ చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,267 మెగావాట్లు నమోదైనట్లు టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. శనివారం నమోదైన హై పీక్ డిమాండ్ కొన్ని గంటల వ్యవధిలోనే అధిగమించిపోయిందని చెప్పారు. టీజీఎస్‌పీడీసీఎల్ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. రోజురోజుకు ఎండలు మండిపోతుండటంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని వెల్లడించారు. అయినా సరే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు తాము ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా విద్యుత్ అందించేందుకు సంస్థ పూర్తిగా సమాయత్తమై ఉందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, దిశానిర్దేశంతో తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకు సంస్థ పూర్తిగా సిద్ధంగా ఉందని.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నామని సీఎండీ వివరించారు.కాగా, ఈ ఏడాది వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఐఎండీ స్పష్టం చేసింది. మార్చి చివరి వారం నుంచి మే వరకు వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# బండి.. భాగ్యలక్ష్మి టెంపుల్ విజిట లెక్కేటీ

హూదరాబాద్, మార్చి 2, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విజయ పరంపర వెనుక ఒక బలమైన దైవ రహస్యం ఉంది. కరీంనగర్ కంచుకోటలో మహాశక్తి కొలువు తీర్చినా, భాగ్యనగర నడిబొడ్డున భాగ్యలక్ష్మి అమ్మవారి చెంత మోకరిల్లినా.. ఆయన వేసే ప్రతి అడుగు ఒక గెలుపు పిలుపుగా మారుతోంది. కార్పొరేటర్ స్థాయి నుండి నేడు కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయి వరకు ఎదిగిన సంజయ్ ప్రస్థానంలో, 'భాగ్యలక్ష్మి అమ్మవారే' తన విజయలక్ష్మి అని ఆయన ప్రగాఢ నమ్మకం. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ 'హిందూ హృదయ సామ్రాట్' సెంటిమెంట్ వెనుక ఉన్న ఆసక్తికరమైన ఆధ్యాత్మిక ప్రయాణంపై ప్రత్యేక కథనం..బండి సంజయ్ రాజకీయ ప్రయాణం కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగింది అంటే, దానికి ఆయన పోరాట పటిమతో పాటు అమ్మవారిపై ఆయనకున్న అచంచలమైన విశ్వాసం కూడా ఒక కారణం.

కరీంనగర్ మహాశక్తి ఆలయం

కార్పొరేటర్‌గా ఉన్న కాలంలోనే కరీంనగర్‌లో మహాశక్తి ఆలయ నిర్మాణానికి సంకల్పించడం ఆయన ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం. ఎంపీగా బాధ్యతలు చేపట్టాక ఆ సంకల్పాన్ని పూర్తి చేసి, ప్రతి ఏటా శక్తి మాల ధరించి అమ్మవారి సేవలో తరించడం ఆయనకు ఒక ఆనవాయితీగా మారింది.హైదరాబాద్‌లోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారు బండి సంజయ్ పాలిట విజయలక్ష్మిగా నిలిచారు.ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు అమ్మవారిని దర్శించుకోవడం. కీలకమైన రాజకీయ నిర్ణయాలు లేదా పోరాటాల సమయంలో ఉదాహరణకు జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, ప్రజా సంగ్రామ యాత్ర భాగ్యలక్ష్మి ఆలయం నుండే అడుగులు వేశాడు. వరుస విజయాలు రెండు సార్లు ఎంపీగా, జీహెచ్‌ఎంసీలో పార్టీ బలోపేతం ఈ నమ్మకాన్ని మరింత బలపరిచాయి.తెలంగాణలో బీజేపీ అధికారం చేపడితే భాగ్యలక్ష్మి ఆలయాన్ని స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దుతామన్న ఆయన ప్రకటన కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ఈ ఆలయ అభివృద్ధిని ఆయన ఒక ప్రతిష్టాత్మక అంశంగా భావిస్తున్నారు.ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం ఆయన నాయకత్వానికి మరో నిదర్శనం. గెలుపు అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కౌన్సిలర్లతో కలిసి భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా, తన విజయాలన్నీ అమ్మవారికే అంకితమని ఆయన మరోసారి చాటిచెప్పారు.రాజకీయాల్లో వ్యూహాలు ఎంత ముఖ్యమో, దైవబలం కూడా అంతే అవసరమని నమ్మే నాయకుల్లో బండి సంజయ్ ముందు వరుసలో ఉంటారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం

## వికారాబాద్లో రాహుల్ గాంధీ పర్యటన
## సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు

వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలంలోని అనంతగిరి ప్రాంతంలో ఉన్న హరిత హోటల్ లో తెలంగాణ?ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల ట్రైనింగ్ సెంటర్ ముగింపు కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరు అయిన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఈ భద్రతా చర్యలు స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్ గాంధీ వచ్చే మార్గంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రోగులను పోలీసులు అడ్డుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. అత్యవసర వైద్యం కోసం వెళ్లే వారికీ అనుమతి ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.అదే మార్గంలో ఉన్న ఎస్ఏపీ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులను కూడా పోలీసులు ఆపే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. పరీక్షల సమయానికి ఆలస్యం అవుతుందన్న ఆందోళనతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇక రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా నిరసనలు జరిగే అవకాశాలు ఉన్నాయని భావించిన పోలీసులు పలువురిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిసింది. భద్రతా చర్యలు అవసరమే అయినప్పటికీ, అత్యవసర సేవలు మరియు విద్యార్థుల పరీక్షలకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# రాజధాని ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటన



అమరావతి నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారులు టైప్ -1,టైప్ -2,గ్రూప్ - డి ఉద్యోగుల క్వార్టర్లను మంత్రి నారాయణ సోమవారం పరిశీలించారు.

మంత్రి మాట్లాడుతూ వైసీపీ నా మీద కూడా కేసులు పెట్టింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ లో 2001 లో కొన్న 60 సెంట్ల నా సొంత స్థలం కూడా పోయింది. విజయవాడ సమీపంలో ఈడుపుగల్లు లో ఉన్న నా స్థలం గుండా ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్తుంది. మా వాళు బిల్డింగ్ నిర్మాణం కోసం వెళ్తే సీఆర్డీయే వాళ్ళు మి స్థలం లేదని చెప్పారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమాలు జరిగాయని ప్రచారం చేశారు. ప్రస్తుతం కోర్టులో కేసు ఉంది కాబట్టి...ఎలాంటి కామెంట్స్ చేయనని అన్నారు.

అమరావతిలో భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మొత్తం 4026 ఇళ్లకు అంతర్గత పనులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. వర్షాల వల్ల గత నవంబర్ వరకు పనులు జరుగలేదు . అమరావతిలో ప్రైవేట్ సంస్థలు నిర్మాణ పనులు కూడా చాలా వరకూ జరుగుతున్నాయి. టార్గెట్ ప్రకారం పనులు చేయకపోవడంపై షాపూర్జీ - పల్లోంజి మేనేజ్మెంట్ తో మాట్లాడుతున్నానని వెల్లడించారు.

# ప్రొద్దుటూరులో 10 తరగతి విద్యార్థి ఆత్మహత్య

కడప ప్రొద్దుటూరు మోడంపల్లిలోని ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వసతిగృహంలోని చెట్టుకు ఉరేసుకుని విద్యార్థి నరసింహులు ఆత్మహత్య చేసుకున్నాడు. వసతిగృహం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో మృతుడు పదో తరగతి చదువుతున్నాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు కారణాలపై ఆరాతీస్తున్నారు. విద్యార్థి నరసింహులు స్వగ్రామం మైలవరం మండలం కల్లుట్ల గ్రామం.



# పసుపు రంగు రాసిన చికెన్ విక్రయిస్తే చర్యలు



హన్మకొండ చికెన్ సెంటర్లలో కోడి మాంసాన్ని శుభ్రం చేసేటప్పుడు పసుపుకు బదులుగా కృత్రిమ రంగులు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ ఫుడ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మాజీ హెచ్చరించారు. ఆదివారం వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్య దర్శి చక్రపాణితో కలిసి ఆయన పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన రంగులు కలిపిన మాంసం తింటే ఉదర, పేగు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# 15లోపు పట్టాలిస్తాం..
# ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం

**'మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది.. మీకు అండగా నిలుస్తాం'**

**వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి అభయం**

**దళారుల 'దగా'పై ఉక్కుపాదం.. బాధితులకు 'సర్కారు' దన్ను**

**పదేళ్లు కళ్లు మూసుకుని.. ఇప్పుడొచ్చి మొసలి కన్నీరా?**

**ప్రతిపక్షాలపై మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి ధ్వజం**

ఖమ్మం : అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతి పేదవాడికి ఈ నెల 15వ తేదీలోపు ఇళ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఆదివారం ఖమ్మం ఐడిఒసి వేదికగా జరిగిన బాధితుల ముఖాముఖిలో మంత్రి వారి కష్టాలను స్వయంగా విని చలించిపోయారు. ?దళారుల నుంచి డబ్బులు వసూలు చేయించి ఇస్తామని హామీ?వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగుచూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని తాము రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, పేదల రక్తం తాగిన ఆ దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు గట్టి హామీ ఇచ్చారు.?

చీకటి బతుకుల నుంచి వెలుగు కాలనీల వైపు

?గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతున్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి... కేవలం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీతో పాటు అంగన్వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని వివరించారు. నియోజకవర్గాల వారిగా బాధితులను గుర్తించి, వారి వారి ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు.

?రాజకీయ శవాల మీద చిల్లర ఏరుకోవద్దు

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో... ?బాధితుల సానుభూతి కోసం పాకులాడుతున్న ప్రతిపక్ష నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చుని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. మీ పార్టీ ఏదైనా సరే.. మీరు నిజమైన పేదలైతే ఈ ప్రభుత్వం మీకు ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారు.?

అర్హులకే పట్టా..

మార్చి 15 'డెడ్ లైన్'?గతంలో లబ్ధి పొందిన వారిని ఏరివేసి, కేవలం నిరుపేదలకే న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15వ తేదీన తానే స్వయంగా వచ్చి అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల ఆర్డర్లు అందజేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. అధికారులే నేరుగా బాధితుల వద్దకు వస్తారని, మరోమారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ రోడ్డు లో ప్రమాదం..ఇద్దరికి గాయాలు

హైదరాబాద్ ఎల్బినగర్ సాగర్ రింగ్ రోడ్డు వద్ద అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తూ ముందు ఉన్న డిసిఎం ను కారు ఢీకొని పల్టీ కొడుతూ డివైడర్ను ఢీకొంది. దాంతో ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. కారులో ఉన్న డ్రైవర్ సాయి కీర్తన్ కు మంటలు అంటుకొని తీవ్ర గాయాలు కావడంతో ఎల్బినగర్ కామినేని హాస్పిటల్ కి తరలించారు. డీసీఎం డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. మంటల ధాటికి కారు పూర్తిగా దగ్ధమైంది. సాయి కీర్తన్ ను ఎల్బినగర్ రాక్ టౌన్ కాలనీకి చెందినవాడుగా గుర్తించారు. అతివేగం ప్రమాదనికి కారణమని తెలుస్తుంది



# రష్మిక తో స్వగ్రామానికి విజయ్ దేవరకొండ



నాగర్ కర్నూలు నటుడు విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు నాగర్ కర్నూల్- బలమూరు మండలం తుమ్మన్పేట చేరుకున్నారు. నూతన ఫామ్ హౌస్లో గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ నేధ్యంలో అభిమానులు, కుటుం సభ్యులు, బంధువులు భారీగా తరలివచ్చారు. తుమ్మన్ పేటలో సందడి నెలకొంది.

## శ్రీపాదరావు కు సీఎం రేవంత్ నివాళులు

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయనకు నివాళులర్పించారు. విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడి, నిస్వార్థ ప్రజాసేవకుడిగా అయన పేరుగాంచారని అన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం పై డీఎస్పీ పిర్యాదు

అమరావతి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఈనాడు, ఆంధ్రజ్యోతి పలు వార్త సంస్థలపై డీఎస్పీ నాగ వరప్రసాద్ తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. తిరుమల లడ్డు లో జంతు అవశేషాలు కలిపారని పదే పదే ఆరోపణలు చేయడం పై మనస్తాపంతో ఫిర్యాదు చేసినట్లు అయన తెలిపారు. కొన్ని టివి చానెళ్ల యజమానులు పైనా ఫిర్యాదు చేసారు. శ్రీకాకుళం జిల్లా కు చెందిన దేవరకొండ నాగ వర ప్రసాద్ కు అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ గా పోస్టింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అయనమెడికల్ లీవ్ లో ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం వసూళ్లకు పాల్పడ్డ కాంగ్రెస్ నేత కేసు నమోదు

వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తానని, టీపీసీసీ కో-ఆర్డినేటర్ ధారా భాస్కర్ రూ.లక్ష డిమాండ్ చేశాడని గూళ్ళ కేశవులు అనే వ్యక్తి ఆరోపించాడు. గత ఏడాది రూ.50 వేలు వసూలు చేశాడని, మిగతా రూ.50 వేలు ఇవ్వాలని బెదిరిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు బాధితుడి ఫిర్యాదు మేరకు ధారా భాస్కర్పై కేసు నమోదు చేసారు.

# హోం గార్డ్స్ కు చెక్కులు అందజేత



కర్నూలు హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు కమాండెంట్ కార్యాలయంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు.

సోవారం నాడు హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన మొత్తం రూ. 50,000/- విలువైన చెక్కులను ఐదుగురు హోం గార్డ్స్ సభ్యులకు పంపిణీ చేసారు. ఇందులో ×ఇద్దరికి మ్యారేజ్ గ్రాంట్× క్రింద చెరొకరు రూ. 5,000/- చొప్పున, మిగిలిన ముగ్గురికి చెరొకరు రూ. 10,000/- చొప్పున ×మెడికల్ గ్రాంట్× క్రింద అందజేసారు.

ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ కె. మాధవి రాణి, పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి జేఈవో వి. వీరబ్రహ్మం

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మర్చి 26న అంకురార్పణ, మర్చి 27న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం, కళ్యాణ వేదికల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను జేఈవో అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విభాగాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని కల్యాణం రోజున భక్తులకు అందాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్ పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఊరేగింపు నిర్వహించే వాహనాలు, రథానికి సంబంధించిన పటిష్టతను పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. .అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. కల్యాణం రోజున భక్తుల రవాణా, వసతి, పార్కింగ్ కల్పించేందుకు ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండి కడప జిల్లాలోని ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## ఇరాన్ పై కొనసాగుతున్న దాడులు

న్యూఢిల్లీ ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా జరిగిన మెహ్రాన్ క్షిపణి దాడిలో 43 మంది ఇరాన్ భద్రతా సిబ్బంది మృతి చెందారు. ఇరాన్లోని బాలికల పాఠశాలలో జరిగిన క్షిపణి దాడిలో మృతుల సంఖ్య 165కి చేరింది. ఇక ఇజ్రాయెల్పై, గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ నిరంతరంగా క్షిపణుల దాడి కొనసాగిస్తోంది. మరోవైపు 9 ఇరాన్ యుద్ధనౌకలు సముద్రంలో మునిగిపోయాయని, ఇరాన్ నేవీ హెడ్ క్వార్టర్స్ ను ధ్వంసం చేశామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# ఆలయ నిర్మాణానికి 50 లక్షలు విరాళామందించిన బీఆర్ఎస్ నేత




పటాన్ చెరు కన్నవారు, పుట్టిన ఊరు నాకేమిచ్చిందని నిట్టూరుస్తున్న ఈ రోజుల్లో.. తల్లిదండ్రులకు గౌరవం తెచ్చే విధంగా బ్రతకాలి. పుట్టిన ఊరుకు చేతనైయినంత వరకు సాయం చేయాలి అనే దృఢ సంకల్పంతో సొంత ఊరికి, నిరుపేదలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న బిఆర్ఎస్ నేత, రాజ్ కుమార్ ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్ కుమార్ మరోసారి హాట్ టాపిక్ గా వార్తల్లో నిలిచారు. పఠాన్ చెరువు నియోజకవర్గం, ముత్తంగి డివిజన్, కర్ధనూర్ గ్రామంలో పురాతన శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయం ఎంతో పురాతనమైనది, వందల ఏళ్ళ చరిత్ర కలిగి ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోక శిదిలావస్థకు చేరుకుంటున్న తరుణంలో దాతల కోసం ఆలయ సిబ్బంది, గ్రామస్థులు ఎంతమందిని కలుస్తున్నా పెద్దగా స్పందన లభించకపోవడంతో గ్రామస్థులు నిరూత్సహనిక గురవుతున్నారు. దీంతో ఎక్కడి ఆలయ పనులు అక్కడే నిలిచిపోతున్నాయి. యూకేజీ నుండి 9 వ తరగతి వరకు చదివిన కర్దనూరు గ్రామం తనకు సొంత గ్రామం లాటిందని.. చరిత్ర కలిగిన సిద్ధి వినాయక ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామస్థులతో పాటు ఆలయ నిర్మాణం బాధ్యతలో నేను సైతం చేయికలుపుతానంటూ రాజ్ కుమార్ ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్ కుమార్ ముందుకొచ్చారు. దానంలో కర్ణుడే ఆదర్శం అన్నట్లు ఏకంగా 50లక్షల విరాళాన్ని ప్రకటించి రాజ్ కుమార్ హాట్ టాపిక్ గా నిలిచారు. తక్షణమే ఆలయ పనులు మొదలు పెట్టాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులకు రాజ్ కుమార్ సూచించారు. రాజ్ కుమార్ తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీలకు అతీతంగా ప్రశంసలు కురిపిస్తున్నారు.

# అరుణకుమారి బోధిస్తున్న తీరు ప్రశంసనీయం

అమరావతి శ్రీకాకుళం జిల్లా, జి. సిగడాం మండలం, పున్నాం పంచాయతీ బూటుపేట ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయినిగా విధులు నిర్వర్తిస్తున్న కూర్మాన అరుణకుమారి టీచర్ సృజనాత్మకంగా బొమ్మలు, షార్ట్ ఫిల్మ్స్, వర్కింగ్ మోడల్స్తో పాఠాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్న తీరు ప్రశంసనీయమని మంత్రి లోకేష్ కొనియాడారు.గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్, రాష్ట్ర?జాతీయ స్థాయి విద్యా శిక్షణల్లో కేఆర్పీగా, మాడ్యూల్ రచయితగా, ఈ?కంటెంట్ సృష్టికర్తగా అరుణ కుమారి టీచర్ ఎనలేని కృషి చేస్తున్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లక్ష్యానికి మీరంతా స్ఫూర్తి ప్రదాతలని అన్నారు.

# సియం ఎక్స్అఫిషియో స్పెషల్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించిన విజయానంద్



అమరావతి,2 మార్చి: సియం ఎక్స్అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఫిబ్రవరి 28న సిఎస్ గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం విజయానంద్ ను ముఖ్యమంత్రివర్యుల ఎక్స్అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సోమవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మరియు టిటిడి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా పలువురు ఉన్నతాధికారులు,సచివాలయ వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు విజయానంద్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన బీజేపీ పోరాటం

## 40 శాతం కమీషన్ల ప్రభుత్వంగా మారింది

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు

హైదరాబాద్ రిటైర్డ్ ఉద్యోగులు అవమానాలు ఎదుర్కోవడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం. ముఖ్యమంత్రి గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తానంటారు. కానీ రాష్ట్ర ప్రజలకు వెయ్యి రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. ఉద్యోగుల్లో కొందరు ఆర్థిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యాయత్నాలకు పాల్పడ్డారు. మరికొందరు సరైన వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. రేవంత్ సర్కారు నిర్లక్ష్యం ఉద్యోగుల జీవితాలను బలి తీసుకుంటోందని అన్నారు.

పేదల మీద, ఉద్యోగుల మీద, రైతుల మీద జరుగుతున్న ఈ దారుణమైన అణచివేతకు ఇక ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ ప్రజలు ఇక మౌనంగా ఉండరు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు వేల కోట్ల రూపాయలకు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో రోగుల ప్రాణాలతో ఆడుకుంటోంది. ఆరోగ్యశ్రీ రోగులకు వైద్యం నిరాకరించే పరిస్థితి ఏర్పడింది. ఓవైపు రైతు రుణమాఫీకి నిధులు లేవంటారు. రైతు భరోసా నిధులు రాకపోవడంతో రైతులు పంట పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు. రైతు భరోసా రబీ సీజన్ పూర్తయినా ఇవ్వలేదు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్లో ఉన్నాయి. హిల్ట్ పాలసీ పేరుతో వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని అన్నారు.

రూ. 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యం. ఇది లక్షల మంది పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తుపై పడిన గండం. ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల వద్దే ఫీజులు అడుగుతున్నాయి. ఫలితంగా చదువును మధ్యలో వదిలేసే పరిస్థితి ఏర్పడింది.

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులు మరణించినా, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలతో ఆసుపత్రుల పాలైనా కనికరం ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయింది. రేవంత్ ప్రభుత్వం 40 శాతం కమీషన్ల ప్రభుత్వంగా మారింది. అక్రమ వసూళ్లు, భూదోపిడీ, ప్రభుత్వ భూముల అమ్మకాలు జరుగుతున్నాయి. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం అత్యంత దారుణం. వాళ్ల ఓటుబ్యాంక్ తక్కువ అని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నామని అన్నారు.

తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి రోజురోజుకీ దారుణంగా తయారవుతోంది. ఒక్క కొత్త ప్రొఫెసర్ పోస్టును కూడా భర్తీ చేయడంలేదు. రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన బీజేపీ పోరాటం కొనసాగిస్తుంది. రానున్న రోజుల్లో అసెంబ్లీలో, మండలిలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమస్యలన్నింటిపై బలంగా మాట్లాడతారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల కోసం బీజేపీ పోరాటం ఆగదని అన్నారు.

# శ్రీపాదరావుకు శాసనసభలో నివాళులు



హైదరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి, స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 89 వ జయంతి సందర్భంగా శాసనసభ భవనంలోని లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అసెంబ్లీ విప్ ఆది శ్రీనివాస్, శాసనమండలి సభ్యులు, కౌన్సిల్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, అసెంబ్లీ సెక్రటరి రేండ్ల తిరుపతి, పి . శ్రీకాంత్, సి ఎల్ పి కార్యాలయ కార్యదర్శి మరియు ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# దుబాయిలో చిక్కుకున్న మంత్రి తుమ్మల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయిలో చిక్కుకుపోయారు. అయన ఐదు రోజుల క్రితం కుటుంబ సభ్యులలో ఒకరికి అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం దుబాయ్ వెళ్లారు. దుబాయ్ ఎయిర్పోర్టుపై ఇరానయ దాడులు జరిగిన నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడి ప్రభుత్వం రద్దు చేసింది. దాంతో అయన అక్కడే వుండిపోయారు., ఎయిర్పోర్టు క్లియర్లెన్స్ ఇచ్చేంత వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితిలో వున్నారు.

# మెడికల్ మాఫియాని అరికట్టాలి.

## బోగస్ మెడిసిన్స్ ను తయారు చేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.

## మామూళ్ల మత్తులో డ్రగ్స్ అధికారులు

## ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

తిరుపతి రాష్ట్రంలో మెడికల్ మాఫియా ను అరికట్టి బోగస్ మందులు తయారు చేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ మండలి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పి మురళి మాట్లాడుతూ ప్రజలకు మొదట ప్రాధాన్యత ఇచ్చి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు అవినీతికి కూరకపోయి విచ్చలవిడిగా మెడికల్ మాఫియా కు పరిమిషన్లు ఇచ్చి భోగస్ మందులు పంపిణీ చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో చదువుకున్న ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, వారి పట్టాలకు బ్యాంకు లోన్లు ఇచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందుల షాపులు నడపవలసిన ప్రభుత్వం నేడు విచ్చలవిడిగా ఫార్మసీ విద్యార్థుల సర్టిఫికెట్లు కు నెలకు 3000 రూపాయలు చెల్లించి వీధి వీధికి కార్పొరేట్ మెడికల్ స్టోర్లు విచ్చలవిడిగా వచ్చేశాయని, ఆ కంపెనీ మెడికల్ స్టోర్ పేరుతోనే మందులు తయారు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్ కి వెళితే మెడికల్ టెస్ట్ లు పేరుతో, జబ్బుకు సంబంధం లేని మందులు కూడా రాసిస్తున్నారని, ఆ మందులు హాస్పిటల్ లో ఉన్న మెడికల్ స్టోర్ లోనే తీసుకోవాలని, బయట మెడికల్ స్టోర్ లో ఎక్కడ దొరకవు అని కోట్ల రూపాయలకు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ యాజమాన్యం దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా కంటే మెడికల్ మాఫియా జాబితాలోకి మెడికల్ అండ్ ఫార్మా చేరి నకిలీ మందులు, నకిలీ డాక్టర్లు, నకిలీ ఆసుపత్రులు, నకిలీ సిబ్బందితో అవసరం లేని మందులు ప్రజలకు ఇచ్చి ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత విద్య వైద్యం కి ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, తక్షణమే జోక్యం చేసుకొని మామూలు కలవాటు పడిన డ్రగ్స్ అధికారులపై చర్యలు తీసుకొని, మెడికల్ మాఫియాని అరికట్టాలని కోరారు. మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకొని ఎడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి,నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నగర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, ఎన్ శివ, ఎన్ డి రవి, కే వై రాజా, జింక నాగరాజు, మహేంద్ర, పద్మనాభ రెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, కాలయ్య,విజయ, రామచంద్ర, శ్రీనివాస్, ప్రమీల, ప్రవీణ్, ఏపీ బాల, మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# .గ్రేటర్ ఎన్నికల్లో గెలవాల్సిందే

## గ్రేటర్ హైదరాబాద్ పై గులాబీ పార్టీ స్పెషల్ ఫోకస్

హైదరాబాద్ త్వరలో గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉంది. దీంతో ఇప్పటి నుంచే అన్ని పార్టీలు తమ ప్రిపరేషన్స్ స్టార్ట్ చేశాయి.ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ సైతం ఎన్నికలకు రెడీ అవుతోంది. ఇక తాజాగా మూడు కార్పోరేషన్లుగా జీహెచ్ఎంసీని ప్రభుత్వం చేసింది. జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పోరేషన్లుగా విభజన చేశారు. దీంతో ముందుగానే బిఆర్ఎస్ పార్టీ అలెర్ట్ అయింది.మూడు కార్పోరేషన్ల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆయా నియోజకవర్గ ఇంఛార్జిలు, ముఖ్య నేతలతో కేటీఆర్ తాజాగా సమావేశం అయ్యారు.

ఇక గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఉన్న ముఖ్య నేతల భేటీలో ఎన్నికలపైనే

ప్రధానంగా చర్చ జరిగింది.మూసీ పరివాహక ప్రాంతంలో నిర్వాసితుల సమస్యలపై ఫైట్ చేయాలని కేటీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు. తాజాగా కేటీఆర్ మూసీ నిర్వాసితులతో కలిసి పాదయాత్ర చేశారు. మూడు కార్పోరేషన్లలో ఉన్న పారిశుద్ధ్య సమస్యలు, మౌలిక సమస్యలు హైలెట్ చేయాలని కేటీఆర్ నేతలకు చెప్పారు. గ్రేటర్ మూడు కార్పోరేషన్లకు పార్టీ తరపున ఇంఛార్జిలను నియమించారు.జీహెచ్ఎంసీకి ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మల్కాజిగిరికి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, సైబరాబాద్ కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి ఎన్నికల ఇంఛార్జ్ భాధ్యతలు అప్పగించారు.

2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రేటర్ హైదరాబాద్ నగరంపై గులాబీ పార్టీ పట్టు సాధించింది.2016 లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలో 150 డివిజన్లకు గాను 99 స్థానాలు బిఆర్ఎస్ గెలిచింది.2020 లో జరిగిన ఎన్నికల్లోను సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచి మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను గెలిచింది. 2018,2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోను గ్రేటర్ హైదరాబాద్ నగరంలో గులాబీ మెజారిటీ ఎమ్మెల్యే స్థానాలను సాధించింది. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చిన 2023లోను హైదరాబాద్,ఉమ్మడి

రంగారెడ్డి జిల్లాలో గులాబీ పార్టీ ఎక్కువ అసెంబ్లీ సీట్లు గెలిచి పట్టు నిలుపుకుంది. రాబోయే మూడు కార్పోరేషన్ల ఎన్నికలకు కేటీఆర్ వ్యూహాలు రచిస్తున్నారు. అందులో భాగంగానే గ్రేటర్ నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్లు చర్చ జరుగుతోంది. గ్రేటర్ పరిధిలో బిఆర్ఎస్ నుంచి గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినా మున్సిపల్ ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీకి దగ్గర అయ్యారు. దీంతో ఎమ్మెల్యేలు పార్టీ మారిన అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మెజారిటీ కార్పోరేటర్లు గెలిచే విధంగా గ్రౌండ్ లో ఉండాలని గులాబీ నేతలకు కేటీఆర్ ఆదేశాలు ఇచ్చారు.దీంతో లోక్ సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓడిపోవడం గులాబీ పార్టీకి మైనస్ గా మారింది.

# ఒంగోలు కూటమి పార్టీలో రచ్చకెక్కిన సీనియర్ నేతలు

## రోజుకో ప్రెస్ మీట్ తో ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పై జనసేన నేత మాజీ మంత్రి బాలినేని మరోసారి ఫైర్ అయ్యారు. తనను రెచ్చగొడితే ఎమ్మెల్యే దామచర్ల బండారం బయటపడతానని హెచ్చరించారు. ఇన్నాళ్లు నావల్ల కూటమిలో ఇబ్బంది జరగకూడదని ఆగాను కానీ ప్రతిరోజు నన్ను రెచ్చగొడుతున్నారు. వారంలో రెండు రోజులు ఇక్కడే ఉంటా నియోజకవర్గంలో జరిగే అక్రమాలు బయటపెడతానని అన్నారు.

నాకు పార్టీ అండ ఉన్నా లేకపోయినా ప్రజల అండ ఉంది. ఎమ్మెల్యే దామచర్ల కి వ్యతిరేకంగా లెటర్ రాయించలేదని నా కొడుకు మీద ఒట్టేసి చెబుతున్నా. నువ్వు నీ కూతురు మీద ఒట్టేసి చెప్పగలవా అని నిలదీసారు. ఒంగోలు ఇసుక మట్టి రేషన్ బియ్యం దందాలు ఎవరి ఆధ్వర్యంలో జరుగుతున్నాయో ప్రజలందరికీ తెలియదా అని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు

## శాఖల వారీగా సమీక్షిస్తా: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బద్వేలు కు చెందిన కోర్టు ఉద్యోగి మృతి

బద్వేలు కడప జిల్లా సిద్దవటం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బద్వేలు పట్టణం సుమిత్ర నగర్కు చెందిన మధుసూదన్ రావు ( 45 ) అక్కడికక్కడే మృతి చెందాడు ఇతను సిద్దవటం కోర్టులో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు సిద్దవటం చెక్ పోస్ట్ వద్ద కారును క్రాస్ చేయబోయి ఈ ప్రమాదం జరిగింది

# ముప్పై ఏళ్ళ పోరాటం...కన్నీటి ముగింపు



రాయచోటి, కుమారుడి ఆరోగ్యం కోసం ఆ తల్లిదండ్రుల జీవిత కాలం యజ్ఞం చేశారు. అయితే ఆ భగవంతుడు చిన్నచూపు చూడడంతో చివరికి విషాదం మిగిలింది. ప్రాణాలతో కొట్టిమిట్టాడుతున్న ఆ యువకుడి చివరి దశలో తోటి స్నేహితులు' యువత అండగా నిలిచారు. తమ శక్తి మేరకు అంతో ఇంతో ఆర్థిక సహాయం అందించి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించారు. అయితే విధి నిర్దాక్షిణ్యం గా వక్రీకరించింది. చివరకు ఆ20 ఏళ్ల యువకుడు సోమవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచాడు. దీంతోసంబేపల్లె లో విషాద ఛాయలు అలుముకున్నాయి.అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలం సంబేపల్లె గ్రామ కేంద్రంలోని పాండురాజులబండలో నివసిస్తున్న ఆర్.ఎం.పి. పి.బి. రమణ కుమారుడు రెడ్డి మణికంఠ జీవితం ఒక నిరంతర పోరాటగాథ. పుట్టిన నాటి నుంచి అనారోగ్యంతో బాధపడుతూ, వయస్సు పెరిగినా తగిన శారీరక ఎదుగుదల లేక బాధలను భరించాల్సి వచ్చింది. తన కుమారుడు ఆరోగ్యంగా మారాలని తల్లిదండ్రులు ముప్పై సంవత్సరాల పాటు చేసిన త్యాగం, కష్టం అపారమైనది. చేతిలో ఉన్న సంపాదనంతా ఖర్చు చేసి, అప్పులు చేసి కూడా వైద్యం ఆపలేదు. రోజూ ఒక ఆశతో, రేపు బాగుపడతాడనే నమ్మకంతో జీవితాన్ని ముందుకు నెట్టారు. కానీ పరిస్థితులు కఠినమయ్యాయి. అప్పులు కూడా అడగలేని స్థితి. ఒక నెల క్రితం మణికంఠ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఆసుపత్రికి తీసుకెళ్లడం కూడా కష్టసాధ్యమైంది. అప్పుడు సంబేపల్లె యువత ముందుకు వచ్చి కుటుంబానికి అండగా నిలిచారు. రాయచోటికి చెందిన జిన్నా సేవా సంస్థ చైర్మన్ జిన్నా షరీఫ్ గారు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. వారి సహకారంతో ఆసుపత్రిలో చికిత్స అందించారు.ఆరోగ్యం మెరుగుపడుతుందనే ఆశలు కనిపించిన వేళ, మార్చి 2వ తేదీ తెల్లవారుజామున మణికంఠ తన నివాసంలోనే కన్నుమూశాడు. కుటుంబ సభ్యుల ఆశలు క్షణాల్లో చిద్రమయ్యాయి. ముప్పై ఏళ్ల తల్లిదండ్రుల పోరాటం కన్నీటి ముగింపునకు చేరింది.మణికంఠ ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు చేసిన త్యాగం, చివరి దశలో గ్రామ యువత చూపిన సహకారం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఈ సంఘటన మనుషుల మధ్య మానవత్వం, పరస్పర సహకారం ఎంత గొప్పవో గుర్తుచేస్తోంది. రెడ్డి మణికంఠ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆయన కుటుంబానికి మన ప్రగాఢ సానుభూతిని పలువురు నాయకులు స్నేహితులు తెలిపారు.

# మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి

## పలు ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, మార్చి 02 :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, పసుల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పలు ఆసుపత్రి లో పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాద రావు ధన్వవాడ గ్రామ సర్పంచ్ మొదులు అయినా రాజకీయ ప్రస్థానం , మంథని నుండి శాసన సభ్యులుగా . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా ఆటు కాంగ్రెస్ పార్టీలోనూ ఇటు ప్రజా జీవితంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు సందించుకున్నారని అయనను అజాత శత్రువు గా పిలుచుకుంటారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు జమాల్ ,సోషల్ మీడియా అధ్యక్షులు కాసుపాక రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

## మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 02 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఏజెంట్ల ద్వారా గల్ఫ్ దేశాలకు అక్రమ పద్ధతిలో వెళ్ళడం నేరం

## కడప జిల్లా యస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్,

బద్వేలు జీవనోపాధి, ఉద్యోగం, వ్యాపారం ఇతర ప్రయోజనాల దృష్ట్యా గల్ఫ్ లేదా ఇతర దేశాలకు వెళ్ళదలచుకున్న కడప జిల్లా వాసులు అక్రమ ఏజెంట్లు చెప్పిన మాటలు విని మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా నమోదు/రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా యస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో ఏటా కొన్ని వేల మంది అమాయకులు కువైట్, సౌదీ, ఖతర్ ఇతర దేశాల నందు గృహ కార్మికులుగా/ఇంటి పనిమనిషిగా/ ఇతర ఉపాధి కోసం అక్రమ పద్ధతుల ద్వారా పంపబడుతున్నారని, ఈ విషయంలో అక్రమ ఏజెంట్లు ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. తద్వారా వెళ్ళిన వారు విదేశాలల్లో సరియైన వసతి, భోజనం, జీతం వంటి సౌకర్యాలు అందక, విదేశాలల్లో ఉపాధి కల్పించిన వారి నుండి శారీరక మానసిక వేధింపులకు గురవుతున్నారన్నారు. అక్రమ పద్ధతిలో అక్రమ ఏజెంట్ల ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్ళిన వారు ఆ దేశ వీసా నియమ నిబంధనల గురించి సరియైన అవగాహన లేకపోవటం వలన అక్రమ ఏజెంట్ల వలలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అక్రమ పద్ధతిలో విదేశాలకు వెళ్ళిన వారిలో కొంత మంది విదేశీ జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్నారు, మరి కొంతమంది భారత రాయబార కార్యాలయాల నందు ఆశ్రయం పొందుతున్నారు. జీవనోపాధి/ ఉద్యోగం/ వ్యాపారం మొదలగు ప్రయోజనాల దృష్ట్యా గల్ఫ్ లేదా విదేశాలకు వెళ్ళదలచుకున్న వారు ఖఉఇ (ఖతీనీబివఇ-బినీతీ ఉవనివతీజీశ్రీ నీట ఇఎతిణతీజీనిబిబ) ద్వారా నమోదు/ రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. మీ ప్రణాళికకు సంబంధించి వీసా, స్టాంపింగ్ ప్రాసెస్, పి.సి.సి., మెడికల్ ప్రాసెస్, విమాన టికెట్ ఇతరత్రా విషయాలన్నీ కూడా ప్రభుత్వం ద్వారా నమోదు/రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే పూర్తి చేసుకోవాలని. గృహ కార్మికులుగా/ఉపాధి/ఇంటి పనిమనిషిగా గల్ఫ్ దేశాలకు వెళ్ళదలుచుకున్నవారు కేవలం వర్క్ వీసా లేదా ఎంప్లాయిమెంట్ వీసా మీద మాత్రమే వెళ్ళాలి. అయితే, అక్రమ ఏజెంట్లు అమాయకపు మహిళలను మోసం చేసి వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి, వారికి గల్ఫ్ దేశాలల్లో మంచి జీతంతో వసతి కల్పిస్తూ గృహ కార్మికులుగా లేదా ఇంటి పనిమనిషిగా ఉపాధి ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి విదేశాలల్లో వుండే ఏజెంట్లకు అమ్ముతున్నారని జిల్లా ఎస్.పి వివరించారు. ఈ క్రమంలో, లీగల్ ప్రాసెస్ నుండి తప్పించుకునేదానికి వారిని వర్క్ వీసా/ఎంప్లాయిమెంట్ వీసాకు బదులు టూరిస్ట్ వీసా మీద పంపుతున్నారు. టూరిస్ట్ వీసా మీద అక్కడకు చేరుకున్న వారు మోసపోయిన విషయం తెలుసుకొని, దాని నుండి ఎలా బయటపడాలో తెలియక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.
ఇప్పటికే గల్ఫ్ లేదా విదేశాలల్లో వుంటూ ఇబ్బందులు గురవుతున్న వారి గురించి గాని లేదా మీ సంబంధీకుల గురించి గాని ఓజీటజీట చివఎ-ఖనీతీబిజీశ్రీ నందు పిర్యాదును నమోదు చేసుకోవాలని సూచించారు. పోలీస్ డిపార్టుమెంటు నుండి అక్రమ ఏజెంట్లకు సంబంధించి చట్టపరమైన చర్యలు ఇప్పటికే ప్రారంభించబడ్డాయని, కావున, జిల్లా వాసులు అక్రమ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, అక్రమ ఏజెంట్లకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసిన యెడల లేదా మిమ్మల్ని ఎవరైనా మోసం చేయాలని ప్రయత్నిస్తున్నట్లు గమనించినట్లయితే సదరు సమాచారాన్ని స్పెషల్ బ్రాంచ్ అధికారుల సెల్ నెంబర్ 9121100504 కు లేదా 9121100652 కు తెలియచేయాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, సూచించారు.

# హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి:

# పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.?



కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ?మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష.?మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు.రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ప్రజలకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ సౌహార్దానికి, సోదరభావానికి ప్రతీక అని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కమిషనరేట్ పరిధిలో కింది సూచనలు జారీ చేశారు.?ముఖ్యమైన ఆదేశాలు:?పర్యావరణ హిత హోలీ. చర్మం మరియు కళ్లకు హాని చేసే రసాయనిక రంగులను కాకుండా, సహజ సిద్ధమైన రంగులను మాత్రమే వాడాలి.?అంగీకారం తప్పనిసరి: ఇతరుల అనుమతి లేకుండా వారిపై రంగులు లేదా నీరు చల్లడం నేరం. మహిళలు, వృద్ధులు మరియు పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. బలవంతంగా రంగులు పూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయి.?రోడ్డు భద్రత,ట్రాఫిక్: మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం. మోటార్ సైకిళ్లపై ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగం, స్టంట్లు చేసే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.?అశ్లీలత మరియు వేధింపులు: హోలీ సాకుతో ఈవ్-టీజింగ్ లేదా మహిళలను వేధించే వారిపై నిఘా ఉంచడానికి ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించారు.?శబ్ద కాలుష్యం: అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్ వాడకూడదు. నిర్ణీత శబ్ద పరిమితులను మించరాదు.?సోషల్ మీడియా నిఘా: సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసినా, మతపరమైన ఉద్రిక్తతలు పెంచే పోస్టులు పెట్టినా ఐటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారు.?నిర్వాహకులకు సూచన: హోలీ కార్యక్రమాలు నిర్వహించే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి పొందాలి.?అత్యవసర సహాయం:వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా అత్యవసర సహాయం కావాలన్నా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కమిషనర్ కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితమైన హోలీ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఈనెల 6న నగరంలో 'ఎంపౌహెర్ 2026' సదస్సు

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, వారిని ఆర్థికంగా మరియు సాంకేతికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 'ఎంపౌహెర్ (ఇఎజూనీలిఊఇఖీ)' సంస్థ సదస్సును నిర్వహిస్తోందని నిర్వాహకులు సోమవారం ఆవిష్కరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎందుకు సంబంధించిన కరపత్రాన్ని ఎంపౌహెర్ ప్రతినిధులు సౌమిని, పనిశ్రీ, స్వర్ణ, మేఘన ఆవిష్కరించారు. సదస్సును రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభిస్తారని తెలిపారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు.

## కమిషనర్ ఎన్. మౌర్య.

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ కమిషనర్ ను కోరారు. మహతి ఆడిటోరియం సమీపంలో త్రాగునీటితో మురుగునీరు కలుస్తున్నాయి చర్యలు తీసుకోవాలని, ఐ ఎస్ మహల్ వెనుకభాగంలో చెత్తకుప్పలు తొలగించాలని, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని, జయశ్యామ్ థియేటర్ సమీపంలో బహిరంగ మూత్ర విసర్జన అరికట్టాలని, బైరాగి పట్టేడ లో కాలువలు శుభ్రం చేయాలని, ప్రశాంతి నగర్ లో యూడీస్ లీకేజీ అరికట్టాలని, ఫుట్ పాత్ ఆక్రమణలు అరికట్టాలని, రవీంద్ర నగర్ లో త్రాగునీటి సరఫరా చేయాలని, సి ఎస్ ఆర్ కాలనీ లో అనధికారిక నీటి కనెక్షన్ తొలగించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

### అరుదైన కంటి వ్యాధుల నిర్ధార ణలో ఉన్న లోపాలు, జన్యు సంరక్షణ సేవలను మెరుగుపడాలి

అరుదైన కంటి వ్యాధుల నిర్ధార ణలో ఉన్న లోపాలు, జన్యు సంరక్షణ సేవలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత గురించి వక్తలు మాట్లాడారు. వరల్డ్ రేర్ డీసీజ్ డేని పురస్కరించుకుని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ (ఐఓఆర్డీ), ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో ప్రపంచ అరుదైన వ్యాధుల దినోత్సవాన్ని నిర్వహించారు. రైజ్ ది అవేర్నెస్ పేరుతో నిర్వహించిన ఈ సదస్సులో పలువురు వక్తలు దేశంలో అరుదైన కంటి వ్యాధుల నిర్ధారణ, జన్యు సేవలు, సమగ్ర సంరక్షణలోని లోపాలపై చర్చించారు. ఐఓఆర్డి వార్షిక నివేదిక-2025ను విడుదల చేశారు. సినీ దర్శకుడు మురళీధర్ ఇంద్రగంటి రూపొందించిన ఐ యామ్ నాట్ ఎలోన్ లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

# రాధా కృష్ణుల డోలా రోహణ

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 మార్చి 2026** రాధా కృష్ణుల దైవ ప్రేమకు అంకితమైన ప్రధాన పండుగల్లో డోలా పౌర్ణిమ ఒకటి, అందులో భాగముగా ఒడిశా బెంగాల్ అస్సాం లలో ఫాల్గుణ మాసపు పౌర్ణమి రోజున పండుగ జరుపు కోవడం ఆనవాయితీ కాగా అందులో భాగముగా హైదరాబాద్ లో తొలిసారి ఇస్నాపూర్ జగన్నాథ్ మందిరం కమిటీ వారి ఆధ్వర్యములో ప్రధాన వసంత ఉత్సవం డోలా పౌర్ణిమ ఆదివారం రోజున జరుపుకున్న పండుగలో రాధా కృష్ణుల దేవతా మూర్తుల విగ్రహాలను సర్వాలంకరముగా అలంకరించిన ఊయలలో, భక్తులు రంగులు చల్లుకుంటూ, బాజా భజంత్రీలతో, కేరింతలతో నార్సింగి పరిధి లోని మై హోమ్ అవతార్ నుండి భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు ఊరేగింపుగా సాయంత్రం బయలు దేరి ఒరియా సాంప్రదాయ పద్ధతిలో ప్రతి సభ్యుని ఇంటికి వెళ్లి పూజాదికాలు చేస్తూ పుప్పాలగుడా శివాలయం గుండా తిరుమల హిల్స్ లోని అంజనాద్రి టవర్స్ కు రాత్రికి రావడం, అక్కడ హోలీ పండుగతో సమానమైన ఆట పాట లతో భక్తి పరమైన భజనలు కొనసాగిస్తూ రాగా అట్టి వేడుకలకు స్థానిక భక్త జనులు సాదర సత్కారముగా ఆహ్వాన పరచి సంబరాలు చేసుకోన్న వారిలో దిలీప్ కక్కడ్, అందె లక్ష్మణ్ రావు, బత్తుల బాపూజీ, రంగా చారి, నాగేంద్ర రావు తదితరులు కలరు, తత్ పర్యంతం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద ఏర్పాట్లు చేయడం జరిగినదని నిర్వాహక కమిటీ అధ్యక్షుడు నబజ్యోతి పాణిగ్రహి, కార్యదర్శి గౌరంగ్ మహంతి, కోశాధికారి ప్రదీప్ సాహు, సభ్యులు శ్రద్ధానంద మహంతి, రమాకాంత్ సాహు తది తరులు తెలియ చేయడం జరిగినది.

# యుద్ధాలు వద్దు శాంతి కావాలి









**ఖమ్మం ప్రతినిధి మార్చి 2 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీఅఖిలభారత పీఠాధిపతుల సమాఖ్య అధ్యక్షులు కార్డినల్ పూల అంతోని కరుణగిరి మహోత్సవాల సందర్భముగా ఖమ్మం కరుణగిరి యందు బిషప్ సగిలి ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ప్రసంగించిన పూల అంతోని కార్డినలు ఇప్పుడు ప్రపంచానికి యుద్ధాలు వద్దని శాంతి కావాలని ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో ఏసుప్రభు బోధించిన శాంతి మార్గంలో ప్రయాణించాలని మనకోసం ప్రాణాలు అర్పించిన ఏసుప్రభు యొక్క సహనం సంతోషము సఖ్యత అలవర్చుకొని ప్రజలు విభేదాలు మరిచి జీవించాలని తెలియజేసే వారి కోసము ప్రార్థించినారుఅంతకుముందుగా విద్యార్థుల కోసం వసతి గృహం శంకుస్థాపన చేసినారు అనంతరము నాయుడుపేట నుండి కరుణిగిరి వరకు వాహన ర్యాలీ కోలాటం డప్పు లు తో ఊరేగింపుగా వారిని పవిత్ర కరుణగిరి పుణ్యక్షేత్రానికి తోడుకొని వచ్చినారు. వీరి వెంట వికారి జనరల్ శౌరి ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఐజాక్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జార్నేసు ఫాదర్ జయరాజ్ వివిధ సంస్థల ఫాదర్ లు సిస్టర్లు సుపీరియర్లు బ్రదర్లు సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరికి ఖమ్మం పీఠము తరఫున సన్మానము చేసినారుఅనంతరము కోలాటం పోటీలు జరిగినయి వీరందరికీ బహుమతులు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామిరెడ్డి పాల్గొని ప్రసంగించిన క్రిస్టమస్ లకు అబ్బుద్ధి కోసం ప్రయత్నిస్తాను అని చెప్పారు ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ అనిత పాల్గొన్నారు కూడా వీరితోపాటు ప్రభుత్వ ప్రైవేటు అధికారులు పాల్గొన్నారు

# బొమ్మ రెడ్డి గూడెం గ్రామాన్ని సందర్శించిన ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 2 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** చౌటకూర్ మండలం, బొమ్మ రెడ్డి గూడెం గ్రామాన్ని, ఆదివారం నాడు ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్, సందర్శించి, గ్రామంలో సమస్యలను తెలుసుకుంటూ, వారి ఆధ్వర్యంలో గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో, శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను, సందర్శించి విద్యార్థులలో మాట్లాడి, వాడితో కలిసి టిఫిన్ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలందరూ, ఐక్యమత్యంతో ఉండి, కలిసిమెలిసి ప్రతి ఆదివారం, శ్రమదానం నిర్వహించాలని, తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం, అధ్యక్షులు గ్రామ సర్పంచ్, జైపాల్ నాయక్, వార్డు సభ్యులు గోపాల్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బ్రహ్మానంద రెడ్డి, గోపాల్ రెడ్డి,గణపతి నాయక్, కిట్ట, సర్వన్, నందులాల్, సురేష్,, శ్రీనివాస్, ఆంజనేయులు, నరసింహ, రాజు, నరేందర్,ఆనంద్, సంతోష్, విజయ్,సంగ్య, లోకేష్,బాల,సుభాష్, అవినాష్,విగ్య, హీరా సింగులు,పాల్గొన్నారు..

# అంగన్వాడీ సూపర్వైజర్ పై వేధింపుల ఆరోపణలు

నల్గొండ నకిరేకల్ అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ జి సునీత ఆగడాలు మితిమీరాయని బాధితులు ఆరోపించారు. అంగన్వాడీ టీచర్లను వేధిస్తున్నట్లు ఆరోపించారు. అంగన్వాడీ టీచర్ల ను వర్గాలుగా విభజించి రాజకీయం చేస్తున్నాట్లు విమర్శించారు. తనకు అనుకూలంగా ఉన్న వర్గానికి ఇష్టానుసారంగా సెలవులు ఇస్తున్నారని అంగన్వాడి టీచర్ నాగమణి అంటున్నారు. ఇదంతా నాపై కుట్ర ని సెక్టార్ సూపర్వైజర్ సునీత అంటున్నారు. అంగన్వాడి టీచర్ నాగమణి భర్త దొడ్డయ్య తన తో దురుసుగా ప్రవర్తించాడు. ఇది బయట పెడుతుందనే ముందస్తుగా నా పైన కుట్ర అని సునీత ఆరోపణ.

# కరుణగిరి ఉత్సవాల సందర్భంగా బహిరంగ మహా ప్రదర్శన









**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఎదులాపురం మున్సిపాలిటీ ఏసుప్రభు తిరు స్వరూప వాహన యాత్ర ఏర్పాటులను పర్యవేక్షించిన ఖమ్మం సెయింట్ జోసెఫ్ విచారణ గురువులు తలపనేని అంతోని జాన్ మజ్జుకొని విచారణ గురువులు గురుముచ్చు సురేష్ లు రేపు రెండవ తారీకు కరణగిరి ఉత్సవాల ముగింపు ఈ ముగింపు ప్రార్థన వేడుకలకు సీబీసీఐ జాతీయ అధ్యక్షులు హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి కార్డినల్ పూల అంతోని హాజరవుతారని తెలిపినారు కరుణగిరిలో కొనసాగిన ప్రత్యేక క్రీస్తు బోధ ప్రార్థనలు నేడు ప్రత్యేకంగా పూజ ప్రార్ధనలు చేసిన కరుణగిరి పుణ్యక్షేత్ర నిర్మాణ అపర కృషివలుడు విశ్రాంత బిషప్ మోస్ట్ రెవరెండ్ పాల్ మైపన్.

ఈ సందర్భంగా విశ్రాంత బిషప్ పాలు మైపన్ ని ప్రస్తుత బిషప్ శ్రీ సగిలి ప్రకాష్ స్వాగతం పలికి ఆహ్వానించి వారిని సన్మానము చేసినారు వీరి వెంట వికారి జనరల్ తప్పేట శౌరి ,కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జార్నెస్, అసిస్టెంట్ ఫాదర్ అంతోని, మేత్రాసన ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఐజాక్, కొమ్ము అంతోని , ఫాదర్ జయరాజు తదితర పాదర్,లు కమిటీ సంఘ పెద్దలు సన్మానము చేసినారు ప్రార్థనలలో బోధించిన మాజి బిషప్ మైపను పౌ లు ఖమ్మం ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తం పుణ్యక్షేత్రముగా తీర్చి దిద్దడానికి ఎంతో కృషి చేయవలసి వచ్చినది అని అనేకమంది కులాలకు మతాలకు అతీతంగా విరాళాలు ఇచ్చి అభివృద్ధి చేశారని ఇంకా చేయవలసినది ఎంతో ఉండదని తెలిపినారు ఇది అంత ఆ ప్రభువు దయాలని సాధ్యం అయినదని ఆయన సాక్ష్యం ఇచ్చినారు ఏసుప్రభు కృప ,శాంతి సమాధానాలు ప్రతి పనికి, ప్రతి ఆలోచనకు మార్గ చూపరీ అని బోధించినారు. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు క్రీస్తు ప్రభువు ప్రేమ సహనము శాంతి కరుణ కటాక్షాలే పరిష్కారము అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధలు పాటించాలని కోరినారు .ఈరోజు పూజ సందర్భంగా పాటలను వాయిద్యా ల ను కరుణగిరి బృందం వారు ప్రదర్శించినారు.

వీరితోపాటు వివిధ కమిటీలలో పనిచేసిన వారు కొమ్ము అంతోని గారు యాంజిలో ఫాదర్ యాంజిలో గారు ఫాదర్ ఏలియాస్ సెమినారి బ్రదర్ లు సిస్టర్ లు యానిమేటర్లు వాలంటీర్లు స్వచ్ఛందంగా ఈ యొక్క ఏర్పాట్లు కూడా పరిశీలిస్తూ ఉన్నారు.

రెండు విధాలుగా పాటలు గ్రూపు డాన్సుల వారికి బహుమతులు ప్రకటించిన వారు. తిమ్మారాపేట విచారణ వారికి ప్రథమ బహుమతి కరుని గిరి వారికి ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి తృతీయ బహుమతులు లభించినాయి విద్యాసంస్థలకు నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి మధిరకు చెందిన సెయింటు ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారికి, రెండో బహుమతి ఖమ్మం రమణ గుట్ట సెంట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం వారికి, మూడో బహుమతి ఖమ్మం నాయుడుపేట బాలజ్యోతి రెమిడీల్ స్కూలు వారికి లభించినది ఈ బహుమతులతో పాటు రేపు కోలాట పోటీలు నిర్వహించి అందరికీ ఒకే వేదిక మీద బహుమతులు ఇవ్వబడతాయి అని తెలిపినారు అనంతరం ఖమ్మం జిల్లా వాసులు బుర్రకథ ప్రదర్శించినారు వారికి కమిటీ సభ్యులు సన్మానము చేసినారు

# దుద్దిళ్ల శ్రీపాదరావుకు ఘన నివాళులు



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 2:**దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన ఁ క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ (ఇంఛార్జి) చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి సేవలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సతీమణి



**ప్రజాబలం దినపత్రిక మార్చి -02** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాల యమైన భీమేశ్వర స్వామిని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ సతీమణి వర్ష దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేసి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించాలి.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని,తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు.భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి,చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు.మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.డీ మార్కేషన్,జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ప్రభుత్వ భూముల కబ్జాలు,బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని,అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని,మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02 :** మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ)శ్రీనివాస్ రావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత,ఇతర అధికారులతో కలిసి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ అంతం చేసేందుకు ప్రభుత్వం నడుము బిగించిందని,ఇందులో భాగంగా జిల్లాలో 14 సంవత్సరములు నిండిన 15 సంవత్సరంలో లోపు ఉన్న బాలికలకు సుమారు 8 వేల 184 మంది బాలికలకు హెచ్.పి.వి.వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఒక డోసు ఎడమ చేతికి ఇచ్చిన తర్వాత చూపుడు వేలికి గుర్తింపు కోసం ఇంకు పెడతారని, వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమము 3 నెలల పాటు కొనసాగుతుందని,తర్వాత ఈ కార్యక్రమమును జాతీయ టీకాల కార్యక్రమంలో కలపడం జరుగుతుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకునే పిల్లలు, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించి,ఈ వ్యాక్సిన్ ఉపయోగం వివరములు తెలియజేసిన తర్వాత వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ తీసుకునే పిల్లలు ఖచ్చితంగా టిఫిన్/భోజనం చేసి రావాలని తెలిపారు.టీకా తీసుకున్నాక అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని, వ్యాక్సిన్ తీసుకోవడం పూర్తిగా స్వచ్ఛందమని,అనారోగ్యంతో ఉన్నా,అలర్జీలు ఉన్నా వ్యాక్సిన్ వేయరని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పిపి యూనిట్లలో,ఏరియా ఆసుపత్రులు,సామాజిక ఆరోగ్య కేంద్రాలలో,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీకా అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ,ఇంటర్ విద్యాశాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖల అనుసంధానంతో, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్.ఏ ప్రసాద్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి,వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ,డి పి హెచ్ ఎన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రతరమయిన మైస్సైల్ దాడులు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఒకవైపు అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దళాలు, మరోవైపు ఇరాన్ మధ్య భీకర దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్ అధినేత అయతొల్లా అలీ ఖమేనీని హతమార్చిన తర్వాత కూడా, ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించి, మిసైళ్లు, డ్రోన్లతో దాడులు తీవ్రతరం చేసింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు ఇరాన్లోని సైనిక స్థావరాలు, డ్రోన్ కేంద్రాలు, మిలిటరీ(న్యూక్లియర్)స్ట్రక్చర్లపై వైమానిక దాడులు నిర్వహిస్తుండగా, ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా ఎయిర్బేస్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాలతో పాటు దుబాయ్, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, సౌదీ సహా 10 దేశాలపై ఇరాన్ మిసైళ్ల వర్షం కురిపించింది. చైనా శాటిలైట్ల సాయంతో ఈ దాడులు నిర్వహించారు.

# పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరం

## జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02 :** పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా అదనప కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత,వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం,ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారము,జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు.

8 ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి,సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు.

# పట్లూర్ సిజావుద్దీన్ ఇంటి పక్కన సింగిల్ పీస్ మోటారు వేయించిన గ్రామ సర్పంచ్ పరుశురాం






**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 2( ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ పరు శురాం, సిజావుద్దీన్ ఇంటిపక్క బస్తీ వాళ్లకు మంచినీటి సౌకర్యం చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు వారు తెలిపిన మాట ప్రకారం మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ పరుశురాం ఆ బస్తిలో ఉన్న ప్రజలందరికీ కొరకు సింగిల్ పీస్ మోటారు వేయించి అంతర్భాగంలో ఉన్న గంగా జలాన్ని బయటకు తీసి ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చిన గ్రామ సర్పంచ్ కి బస్తి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశు రాం ,ఉపసర్పంచ్ అఖిల్ ,వార్డు మెంబర్స్ నాయకులు యువకులు సందర్శించినట్టు తెలిపారు

# శాత్రాజుపల్లిలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ వేడుకలు



**ప్రజాబలం దినపత్రిక మార్చి-02**వేములవాడ పట్టణంలోని ఒకటవ వార్డు అయిన శాత్రాజుపల్లిలో సోమవారం రోజున ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం కరీంనగర్ పార్లమెంటు మహా క్రీడోత్సవంను బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ హై స్కూల్ మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకి దేశీయ క్రీడలు ఆత్మ ధైర్యానికి ఆరోగ్యానికి తొలిమెట్టుగా భావించి 2018 లో ప్రధాని నరేంద్ర మోడీ దేశం మొత్తం క్రీడా మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించుకొని ప్రతి సంవత్సరం కూడా ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను ఒకే రకంగా స్వీకరించి ముందుకు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదివే కాకుండా క్రీడలను ప్రోత్సహించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కౌన్సిలర్లు మంగళ శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com